కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 24 అక్టోబర్ 2025 | 16 పేజీలు




## బ్యాంకు గ్యారంటీ ఇస్తేనే..
# ధాన్యం కేటాయింపు...



సిరిసిల్ల ప్రభాతవ్తార రాజన్న సిరిసిల్ల జిల్లాలో పౌరసరఫరాల శాఖ వానకాలం సీజన్ కు సంబంధించి కొనే ధాన్యాన్ని రైస్ మిల్లులకు బ్యాంకు గ్యారంటీలు ఇచ్చిన మిల్లర్లకే కస్టమ్స్ మిల్లింగ్ రైస్ (సీఎంమ్మార్) కింద కేటాయించనున్నారు.గతంలో బాకీ పడ్డ మిల్లర్లు పూర్తిస్థాయి బ్యాంకు గ్యారంటీ ఇస్తేనే ధాన్యం కేటాయిస్తామన్నారు. ఈ మేరకు కఠిన నిబంధనలో రూపొందించారు. 202425 యాసంగి సీజన్ నుంచి అధికారులు బ్యాంకు గ్యారంటీ తీసుకుంటున్నారు. వానాకాలం సీజన్లో మీల్లర్లు అధికారులతో ఒప్పందం చేసుకొని బ్యాంకు గ్యారంటీ ఇస్తేనే ధాన్యం కేటాయించేందుకు ఉన్నత స్థాయిలో నిర్ణయించారు.

2లో




## స్వయం సహాయక సంఘాల్లో
# ప్రతి పేద మహిళ ఉండాలి

వారికి బ్యాంకు ఖాతా, లింకేజీ కల్పించాలి : సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్..

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 23, ప్రభాతవార్త : జిల్లాలోని ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాలో సభ్యురాలుగా ఉండాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. జిల్లాలోని సెర్ప్ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా పలువురికి పోషకాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో మాట్లాడుతూ సెర్ప్ ప్రతిజ్ఞ ప్రకారం అందుకున్న విజయాన్ని అందరికీ పంచుదాము అనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు.

**పేద గర్భిణీ, పిల్లలను దత్తత తీసుకోవాలి, పౌష్టికాహారం అందించాలి.. సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేయించాలి.. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్.. సెర్ప్ ఉద్యోగులతో సమీక్ష హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్**

2లో




2లో

## లక్ష కోట్ల పెట్టుబడులు...
# 5లక్షల మందికి ఉపాధి

తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చేందుకు చర్యలు

2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యం

రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

మెల్‌బోర్న్‌లో ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో మంత్రి కీలకోపన్యాసం

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రానికి లైఫ్ సైన్సెస్‌లో 2030 నాటికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చి, 5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ ఆస్‌బయోటెక్, విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త నిర్వహణలో మెల్ బోర్న్‌లో నిర్వహిస్తున్న 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో గురువారం కీలకోపన్యాసం ఇచ్చారు.



2లో

# బోనస్ బోగసేనా..?

రూ. 500లు సన్నాల పైసలేవి

ఐదు నెలలుగా అన్నదాత ఎదురుచూపులు

రూ.4.38 కోట్ల పెండింగ్ బకాయిలు

కోనరావుపేట రూరల్,ప్రభాత వార్త: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పని చేస్తాయని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణ సాధ్యం కావడం లేదు. ప్రభుత్వాలు, పాలకులు మారిన రైతుల కష్టాలు మాత్రం తప్పడం లేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో రైతులు ఇబ్బం దులు పడుతున్నారు.





# గంజాయి కిక్కులో..

2లో

ముగ్గురిని చితకబాదిన ఆకతాయిలు.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తల్లిదండ్రుల ఊదాసిన వైఖరి, తోబట్టువుల పట్టింపులేని తనం.. చట్టరిత్యా పోలీసుల భయం.. లేకపోవడంతో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో కొంత మంది ఆకతాయిలు గంజాయి సేవిస్తూ ఆ మత్తులో ఇష్టారాజ్యంగా ద్విచక్ర వాహనాలపై సంచరిస్తూ గురువారం కృష్ణకాలనీ, కెవికె రోడ్డులో దారిన వెళ్లే.. ఒక మున్సిపల్ ఉద్యోగిని, మరో ఇద్దరు వృద్దులను ఆరుగురు వ్యక్తులు ముగ్గురిని వేరు వేరు చోట్ల అసందర్భంగా వారిపై దాడి చేసి, వారు ఒళ్లు చిట్లిపోయేలా, రక్తాలు కారేలా ఒంటి మీద బట్టలు చినిగిపోయేలా చితకబాదిన సంఘటన జమ్మికుంట పట్టణంలో పట్టణ ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేసింది. వివరాల్లోకి వెళ్తే..

# లక్ష కోట్ల పెట్టుబడులు... 5లక్షల మందికి ఉపాధి

### తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చేందుకు చర్యలు

### 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యం

### రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

### మెల్‌బోర్న్‌లో ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025 మంత్రి కీలకోపన్యాసం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి లైఫ్ సైన్సెస్‌లో 2030 నాటికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చి, 5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ ఆస్‌బయోటెక్, విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త నిర్వహణలో మెల్ బోర్న్‌లో నిర్వహిస్తున్న 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో గురువారం కీలకోపన్యాసం ఇచ్చారు. రెండేళ్లలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు, అవకాశాలు, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలను మంత్రి వివరించారు. తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను తెలిపారు. 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యం తెలంగాణ భౌగోళికంగా 11వ స్థానం, జనాభాలో 12వ స్థానంలో ఉన్నప్పటికీ... దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో వాటా 5 శాతం కంటే ఎక్కువగా ఉందని మంత్రి తెలిపారు. 20242025లో తెలంగాణ జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం కాగా, జాతీయ సగటు కేవలం 7.6 శాతం మాత్రమే ఉందన్నారు. గత 20 నెలల కాలంలో కొత్తగా రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా, ఇందులో లైఫ్ సైన్సెస్ రంగం వాటా రూ.63వేల కోట్లు అని చెప్పారు. లైఫ్ సైన్సెస్ ఎగుమతులు గతేడాది ఏప్రిల్‌డిసెంబర్ మధ్య కాలంలోనే రూ.26వేల కోట్ల మార్కును దాటాయన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం ఆర్థిక వ్యవస్థ విలువను ప్రస్తుతం ఉన్న 80 బిలియన్ డాలర్ల నుంచి 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం త్వరలోనే కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీని అందుబాటులోకి తెస్తామన్నారు. భారత్ నుంచి ఏకైక నగరం హైదరాబాద్‌కన్సల్టింగ్ సంస్థ సీబీఆర్‌ఈ రూపొందించిన గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్ 2025లో ప్రపంచంలోని అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో హైదరాబాద్‌కు చోటు దక్కిందన్నారు. బోస్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, కేంబ్రిడ్జ్, బీజింగ్, టోక్యో సరసన భాగ్యనగరం నిలిచిందన్నారు. ఈ జాబితాలో భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నగరం హైదరాబాద్ మాత్రమే అని అన్నారు. లైఫ్ సైన్సెస్ ఆఫీస్ లీజింగ్ 2022లో 0.6 మిలియన్ చదరపు అడుగులు ఉండగా, 2024లో ఏకంగా నాలుగు రెట్లు పెరిగి 2.4 మిలియన్ చదరపు అడుగులకు చేరిందన్నారు. లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్, ఇతర అంతర్జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాబోయే బయోడిజిటల్ యుగానికి కావాల్సిన అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. ఇన్వెంట్ ఇన్ తెలంగాణ తమ నినాదంమేడిన్ ఇండియా కాదు... ఇన్వెంట్ ఇన్ తెలంగాణ



తమ నినాదమని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ఎకో సిస్టం తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేస్తుందన్నారు. జీనోమ్ వ్యాలీ, మెడికల్ డివైసెస్ పార్క్, బీ హబ్, భారత్ ఫ్యూచర్ సిటీ, పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించే ప్రగతిశీల, ప్రోత్సాహకర విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ప్లగ్‌అండ్‌ప్లే పారిశ్రామిక పార్కులు, అనుమతుల కోసం సింగిల్ విండో సిస్టమ్ , దేశంలోనే సాటి లేని స్టెమ్ టాలెంట్, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం, ఎక్కడెనా సులభంగా చేరుకునేలా రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. తెలంగాణలో పుష్కలంగా అవకాశాలుసెల్ అండ్ జీన్ థెరపీ, బయోలాజిక్స్ అండ్ బయోసిమిలర్స్, ఎంఆర్‌ఎన్‌ఏ వ్యాక్సిన్లు, కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, డయాగ్నస్టిక్స్, మెడ్‌టెక్, ఏఐ ఆధారిత డిజిటల్ హెల్త్ , హెల్త్‌టెక్, ఏపీఐ బల్క్ డ్రగ్ ఉత్పత్తి, ఫార్మా ప్యాకేజింగ్, గ్లాస్ ట్యూబింగ్, ట్రాన్స్‌లేషనల్ బయోటెక్ రీసెర్చ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, జీనోమిక్స్ , గ్రీన్ బయో మాన్యుఫ్యాక్చరింగ్,అగ్రి బయోటెక్, !!యానిమల్ హెల్త్ తదితర రంగాల్లో తెలంగాణలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. వీటిల్లో !!పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆస్ట్రేలియా కంపెనీలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సదస్సు విక్టోరియాతెలంగాణ ఇన్నోవేషన్ కారిడార్‌కు నాంది పలకాలని ఆకాంక్షించారు. రాబోయే ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని దిగ్గజ ఫ్ సైన్సెస్ పరిశ్రమలను ఆహ్వానించారు. కార్యక్రమంలో విక్టోరియా రాష్ట్ర మంత్రులు రోస్ స్పెన్స్, డానీ పియర్సన్ ఎంపీ, ఆస్ బయోటెక్ చైర్మన్ డాక్టర్ జేమ్స్ క్యాంప్‌బెల్, తెలంగాణ ఇన్వెస్ట్మెంట్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ సీఈవో శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాల్లో ఉండాలి

### వారికి బ్యాంకు ఖాతా, లింకేజీ కల్పించాలి

### పేద గర్భిణీ, పిల్లలను దత్తత తీసుకోవాలి, పౌష్టికాహారం అందించాలి

### సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేయించాలి

### సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్

**సెర్ప్ ఉద్యోగులతో సమీక్ష హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్**

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాలో సభ్యురాలుగా ఉండాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. జిల్లాలోని సెర్ప్ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా పలువురికి పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో మాట్లాడుతూ సెర్ప్ ప్రతిజ్ఞ ప్రకారం అందుకున్న విజయాన్ని అందరికీ పంచుదాము అనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద పేద మహిళలను ఆర్థికంగా ఉన్నత స్థానాలకు తీసుకెళ్లలనేదే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలోని పేద మహిళలు మహిళా స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని, వారికి బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించి ఆర్థికంగా ఎదిగేలా మద్దతు ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఎస్ హెచ్ జీలకు భవనాలు ఉండాలని, సభ్యులందరూ అక్షరాభ్యాసం పూర్తి చేయాలని, వృద్ధ మహిళల, దివ్యాంగుల, కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్, సోలార్ పవర్ యూనిట్, మండలానికి ఒక ఆర్టీసీ బస్సు ఇప్పించేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో పేద గర్భిణీలు, పోషకాహార లోపం ఉన్న పిల్లలను దత్తత తీసుకుని వారికి పోషకాహారం అందించాలని పిలుపు ఇచ్చారు. ఎస్ హెచ్ జీలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించేలా చూడాలని ఆదేశించారు. దీంతో మిగతా వారికి బ్యాంకుల నుంచి రుణాలు ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. రుణాల రికవరీలో జిల్లా రాష్ట్రంలోనే ముందు స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. రానున్న ఉగాదిలోగా జిల్లాలోని మహిళలందరూ కనీసం చదువుకొని తమ బ్యాంకు ఇతర అన్ని కార్యకలాపాలు పూర్తి చేసుకునేలా తీర్చిదిద్దాలని పిలుపు ఇచ్చారు. ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాల్లో సభ్యురాలుగా చేరాలని, వారు ఆర్థికంగా ఎదగాలని, విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళా సంఘాలకు 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించామని, పేద ఎస్ హెచ్ జీ సభ్యులు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు ఇప్పటిదాకా ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున మొత్తం రూ. 10 కోట్లు ఇచ్చామని, వీఓ బిల్డింగ్స్ నిర్మాణానికి కృషి చేస్తామని, పెట్రోల్ బంక్, సోలార్ పవర్ యూనిట్ ఇతర పనులు పూర్తి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, డిఆర్ డిఓ శేషాద్రి అడిషనల్ డిఆర్ డిఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.




## అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల)గా బాధ్యతలు స్వీకరించిన గరిమా అగ్రవాల్

### ఇంచార్జి కలెక్టర్ గా సైతంసెలవులో వెళ్లిన కలెక్టర్ ఎం హరిత

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి అదనపు కలెక్టర్ చేరుకోగా, అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఎం హరిత సెలవుపై వెళ్లగా, ఇంచార్జి కలెక్టర్‌గా సైతం గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బోనస్ బోగసేనా..?

### రూ. 500 లు సన్నాల పైసలేవి

### ఐదు నెలలుగా అన్నదాత ఎదురుచూపులు

### రూ.4.38 కోట్ల పెండింగ్ బకాయిలు

**కోనరావుపేట రూరల్,ప్రభాత వార్త:** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పని చేస్తాయని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణ సాధ్యం కావడం లేదు. ప్రభుత్వాలు, పాలకులు మారిన రైతుల కష్టాలు మాత్రం తప్పడం లేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ లు నెరవేర్చకపోవడం తో రైతులు ఇబ్బం దులు పడుతున్నారు. సన్నాలు పండించిన రైతుకు క్వింటాలకు బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పటి వరకు రైతులకు అందించకపోవడంతో బోనస్ పైసలు ఇస్తారా.. లేక బోగసేనా అనే అనుమానాలు రైతుల్లో కలుగుతోంది. సన్నరకం వరిసాగు పంట వైపు రైతులను మళ్లించడానికి ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహలను ప్రకటించింది. సన్న రకం పంట సాగు చేసిన ప్రతి రైతుకు క్వింటాలు చొప్పున రూ.500 బోనస్ రైతు ఖాతాలో జమా చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. జిల్లాలో గత యాసంగి సీజను లో విక్ర యించిన సన్నరకం ధాన్యం బోనస్ కోసం ఐదు నెలలుగా రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం వానకాలం సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికి,సన్నరకం బకాయిలు చెల్లించే ఊసే లేకుండా పోయింది. యాసంగి సీజన్లో 244 కొనుగోలు కేంద్రాల ద్వారా 44,767 మంది రైతుల నుంచి రూ.624.89కోట్ల విలువైన 2,69లక్షల మెట్రిక్ ధాన్యాన్ని కొనుగోలు చేశారు. దొడ్డు రకం ధాన్యం 2.60 లక్షల మెట్రిక్ టన్నులు, సన్నరకం 8,786 మెట్రికు ధాన్యం కొనుగోలు చేశారు. సన్నరకం ధాన్యం ఐకేపీ ద్వారా 7291 మెట్రిక్ టన్నులు, సింగిల్ విండోల ద్వారా 1,388 మెట్రిక్ టన్నులు, మెప్మా ద్వారా 105 మెట్రిక్ ధాన్యాన్ని కొనుగోలు చేశారు. సన్నరకం బోనస్ కోసం 1255 మంది రైతులు ఎదురుచూస్తున్నారు. రూ.4.38 కోట్ల బోనస్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి.ప్రభుత్వం ప్రకటించిన బోనసు కోసం సన్నాల సాగుపై రైతులు ఆసక్తి చూపారు. నెలలు గడిసిన బోనస్ పైసల్ రాకపోవడంతో వానాకాలంలో సన్నరకాల సాగును పూర్తిగా తగ్గించారు. గత వానాకాలం సీజన్లో 13వేల ఎకరాల్లో సన్న రకాల సాగు చేశారు. ప్రస్తుత వాన కాలం సీజన్లో 9,500 ఎకరాల్లో మాత్రమే సన్నలా సాగు చేశారు.వానకాలం సీజన్ 1.84 లక్షల ఎకరాలు వరి సాగు చేయగా,454 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. వీటిలో సన్న రకం 17 వేల మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఇప్పటికైనా బోనస్ బకాయిలు విడుదల చేసి, రైతులకు మరింత సన్నాల వరి సాగు చేసేందుకు ప్రోత్సాహం అందించాలని కోరుతున్నాను.

## డ్రగ్స్ నిర్మూలనకు అందరూ సహకరించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళలు, పిల్లలు దివ్యాంగులు,వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మహిళలకు, కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను తెలియపరిచే రంగోళీ పోటీలు నిర్వహించారు. గురువారం కరీంనగర్ క్లబ్ వద్ద రోడ్డుపై ఏర్పాటుచేసిన ఈ రంగోళీ పోటీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల యువత, విద్యార్థులు జీవితాన్ని అంధకారంలోకి నెట్టుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కల్పించేందుకు వినూత్న రీతిలో జిల్లాలో రంగోలి, వాల్ పెయింటింగ్ వంటి కార్యక్రమాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. మత్తు పదార్థాల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై 27 మంది మహిళలు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు సబిత, నర్సింగరాణి, సుగుణ, శ్రీలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తిరుపతి, పాల్గొన్నారు.

# రక్తదానం చేయటానికి యువత ముందు ఉండాలి

## పెద్దపల్లి డీసీపీ కరుణాకర్

మంథని ప్రభాతవార్త:

రక్తదానం చేసినవారు ప్రాణదాతలుగా నిలుస్తారని యువత రక్తదానం చేయడానికి ముందు ఉండాలని పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మంథని పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా యువకుల నుండి భారీ స్పందన లభించింది. ఈ రక్తదాన శిబిరాన్ని పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తో కలిసి ప్రారంభించారు. . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వారికి దాతలు స్వచ్ఛందంగా ఇచ్చిన రక్తం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ప్రసవ సమయంలో తీవ్ర రక్తస్రావం జరిగి మహిళలు చనిపోతున్నారని, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోల్పోయి సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. మానవ సేవలో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశామన్నారు. 1959వ సంవత్సరంలో సియాచిన్ ప్రాంతంలో అమరులైన సైనికుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా డ్యూటీలో అమరులైన పోలీస్ అమరవీరులను వారి త్యాగాలను గుర్తించి వారి జ్ఞాపకార్థం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో సమాజాహితము కొరకు మనం ఏ విధంగా ప్రవర్తిస్తూన్నాం మన బాధ్యత ఏంటి అనేది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారుఏ ప్రాంతం అయితే



శాంతి సామరస్యంగా ఉంటుందో అక్కడే అభివృద్ధి జరుగుతుందని, హింసాహిత, ఫ్యాక్షన్ ప్రాంతంలో అభివృద్ధి జరిగిందని ఆ ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలుగా ఉంటాయని గుర్తించాలన్నారు. మన ప్రాంతాన్ని శాంతియుతంగా ఉండే విధంగా అందరూ సహకరించాలని కోరారు. మెగా రక్తదాన శిబిరంలో మంథని సీఐ బి.రాజు ఎస్సై 2 సాగర్, ముత్తారం ఎస్సై రవి కుమార్, ఏఎస్సైలు సుదర్శన్, మల్లయ్య, కానిస్టేబుళ్లు దుబాసి రమేష్, రత్నం సురేందర్, అనిల్, రైటర్ నర్సయ్య, హెచ్ జీ మురళీ లతో పాటు స్థానికులు దాదాపు 150 మందికి పైగా దాతలు, పోలీస్ సిబ్బంది ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తం దానం చేయగా వారిని పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, మంథని సిఐ రాజు, ఎస్.ఐ రమేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి చైర్మన్ రాజగోపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని అధ్యక్షులు మేడగోని వెంకటేష్ లు అభినందించి రక్తదాన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

# ఓడేడులో సింగరేణి రిటైర్డు కార్మికుని ఇంట్లో దొంగతనం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో సింగరేణి రిటైర్డు కార్మికుడు గుజ్జుల ప్రభాకర్ రావు ఇంట్లో చోరీ జరిగిందని ముత్తారం ఎస్ఐ రవి కుమార్ తెలిపారు. అక్టోబర్ 3న గుజ్జుల ప్రభాకర్ రావు తన భార్య శారదతో కలిసి గోదావరిఖనిలోని వారి కుమారుడు గుజ్జుల రాజు వద్దకు వెళ్లారని పేర్కొన్నారు. తిరిగి గురువారం ఇంటికి వచ్చారని, ఈ క్రమంలో తలుపులకు వేసిన తాళం పగలగొట్టినట్లు ఇంట్లో దొంగతనం జరిగినట్లు గుర్తించారని తెలిపారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని 2తులాల బంగారం గాజులు, 1 తులం బంగారపు నల్లపూసల దండ, 2 తులాల బంగారపు పెద్ద గొలుసు, ఒక తులంగా బంగారపు క్చెన్ రూ.లక్ష నగదును దొంగలు ఎత్తికెళ్లినట్లు చెప్పారు. ఈ మేరకు బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఊడిపోయిన ఆర్టీసీ బస్సు టైర్

## డ్రైవర్ చాకచక్యంతో తప్పిన ప్రమాదం

ధర్మపురి, ప్రభాతవార్త:




జగిత్యాల నుండి ప్రయాణికులతో ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు ధర్మపురి వైపు వస్తుండగా, మార్గ మధ్యలో టైర్ ఊడిపోవడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. టి ఎస్ 02 యూ ఏ 9775 నెంబర్ గల ఆర్టీసీ బస్సు జగిత్యాల నుండి ధర్మపురి వైపు వస్తుండగా నేరెళ్ల గ్రామ సమీపన బస్సు టైరు ఊడ పో యింది. బస్సు డ్రైవర్ వెంటనే గమ నించి బస్సును అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది. దాంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# వ్యాస రచన పోటీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులకు స్థానిక రాజ్యలక్ష్మి పంక్షన్ హాల్‌లో వ్యాస రచన పోటీలను గురువారం నిర్వహించారు. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరనే అంశంపై ఈ వ్యాస రచన పోటీలను చేపట్టారు. గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, ఎస్ఐ రమేష్ పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి. మొత్తం 91 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు త్వరలో బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

# చందుర్తిలో కారు బోల్తా

## యువకుడికి తీవ్ర గాయాలు

చందుర్తి అక్టోబర్ 23 ప్రభాతవార్త:





చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ప్రధాన రహదారిపై గురువారం కోరుట్ల చెందిన కారు బోల్తా పడింది. స్థానికుల కథనం ప్రకారం కోరుట్ల చెందిన కుడుమే కర్ణ(30) అనే యువకుడు కారులో వేములవాడకు వెళ్లి తిరిగి కోరుట్ల కు వెళ్తుండగా కారు అదుపు తప్పి చందుర్తి లో పెట్రోల్ బంకు సమీపంలో బోల్తా పడింది. ఈ సంఘటనలో కారు నడిపిస్తున్న కర్ణ అనే యువకుడికి గాయాలయ్యాయి. కారు అతివేగంగా నడపడం వల్లే బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. యువకుడు మద్యం మత్తులో ఉండడంతో ఈ ప్రమాదం జరిగింది. యువకుడిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో వేములవాడలోని ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది గణేష్ నాయక్ మహేష్ ను తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు.

# చోరీకి పాల్పడ్డ దొంగ అరెస్ట్

## పెద్దపల్లి ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి భూంనగర్‌లోని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ సీనియర్ అసిస్టెంట్ గాజుల మల్లేశం ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో చోరీకి పాల్పడ్డ సలిగంటి మణికంఠను అరెస్ట్ చేసినట్లు పెద్దపల్లి ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు తెలిపారు. 22.10.2025న బీరువాలో 88 గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించడం లేదని మల్లేశం పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణలో భాగంగా సిసి కెమరాలను పరిశీలించి, వారి కారు డ్రైవర్‌గా పని చేసే సలిగంటి మణికంఠను అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. 21న ఫిర్యాది తన కుటుంబ సభ్యులతో ఇంటికి తాళం వేసి వెళ్లగా, డూప్లికేట్ కీతో సలిగంటి మణికంఠ అతని ఇంట్లోకి చొరబడి దొంగతనం చేసినట్లు దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నాడని తెలిపారు. నిందితుని వద్ద నుండి బంగారు లాకెట్, కడెం, రెండు బంగారు గాజులు మొత్తం 43.650గ్రాములు రికవరీ చేయగా, మిగతా బంగారు ఆభరణాలను పెద్దపల్లిలోని ఐఐఎఫ్ఎల్, యూనిమోనీ ఫైనాన్స్‌లో కుదవ పెట్టి వచ్చిన డబ్బులను తన అవసరాలకు వాడుకున్నాడని, నిందితుని వద్ద నుంచి ఫైనాన్స్‌కు సంబంధించిన రిసిప్ట్‌ను, నిందితుడు నేరం చేయడానికి ఉపయోగించిన డూప్లికేట్ కీ, నేరస్థుడి బైక్‌ను సీజ్ చేసి నిందితున్ని రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు

# నేరాలు-దారుణాలు

## మందుల కంపెనీ యజమానికి 40 వేల జరిమానాతో పాటు ఒక వారం జైలు శిక్ష

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నకిలీ. పాంటోప్రజోల్ అనే మందులు విక్రయిస్తున్న కంపెనీ యజమానికి మొదటి అదనపు న్యాయమూర్తి శ్రీనిజ 40,000 వేలు జరిమానా వారం రోజులు జైలు శిక్ష విధించినట్లు జగిత్యాల జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ గురువారం ఒక ప్రకటనలు తెలిపారుజగిత్యాల జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వి.ఉపేందర్ మాట్లాడుతూ తనిఖీల్లో భాగంగా 2023 సంవత్సరం నవంబర్ నెలలో పాంటోప్రజోల్ అనే మందు యొక్క శాంపుల్ తీసి టెస్టింగ్ నిమిత్తం హైదరాబాద్ ల్యాబ్‌కు పంపగా ఆ మెడిసిన్ నాణ్యత లేనిదిగా ల్యాబ్ నుంచి రిపోర్టు రావడంతో డ్రగ్ ఇన్స్పెక్టర్ జగిత్యాల ,ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన జేపీ డ్రగ్స్ అనే కంపెనీ యజమాని వినోద్ కుమార్‌పై డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో వాదనలు విన్న మొదటి అదనపు న్యాయమూర్తి శ్రీనిజ కంపెనీ యజమానికి నలభై వేల రూపాయలు జరిమానాతో పాటు ఒక వారం రోజులు జైలు శిక్ష విధించినట్లు జగిత్యాల జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామం వద్ద బుధవారం రోజున రాత్రి సమయంలో బుగ్గారం గ్రామానికి చెందిన సుద్దాల నరేష్ 30 హోండా షైన్ బండిమీద వెళ్తున్న క్రమంలో గ్రామంలోని వాటర్ ప్లాంట్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే మరణించాడు మృతుడి తల్లి సుద్దాల కాంతమ్మ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# సిరిసిల్లలో రోడ్డు ప్రమాదం

## -కారు స్కూటీ డీ... ఇద్దరు మృత్యువాత

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:





జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన విషాదం నింపింది. పట్టణంలోని మొదటి బైపాస్‌లో గురువారం సాయంత్రం కారు స్కూటీ ఢీకొనడంతో ఇద్దరు చనిపోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిట్టల అంజయ్య-నీరజకు ఇద్దరు కూతుళ్లు. ఇటీవల పెద్ద కుతూరుకు జ్వరం రావడంతో కొనరావుపేట మండలం నిమ్మపల్లి అమ్మ వాళ్ళ ఇంటికి నీరజ ఇద్దరు కూతుళ్లతో వెళ్ళింది. గురువారం నీరజ వాళ్ళ అమ్మ వాళ్ళ ఇంటి నుండి ఇద్దరు కూతుళ్ళతో అత్తవారింటికి బయలు దేరింది. ఈక్రమంలో సిరిసిల్లలో తెలిసిన వ్యక్తి స్కూటీపై తన పెద్ద కూతురు ఎక్కించి, నీరజ ఆటోలో సిరిసిల్ల మొదటి బైపాస్ గుండా వెళ్తున్న క్రమంలో కేకన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న స్కూటీని కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో పిట్టల సాన్విత (9), మేస్త్రి పనిచేసుకునే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అజేరియా(37) అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఆధార్ కార్డులో పేరు మార్పు గురించి

**ముష్కి వందన D/o రాములు** అనే నేను పెళ్లి తరువాత నా పేరు గున్నాల అపర్ణగా పేరు మార్చడం జరిగింది ఇప్పుడు పై చదువుల నిమిత్తము నా పేరును **గున్నాల వందన w/o అనిల్** గ్రామం కనగర్తి మండలం పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి అని మార్చుకోవడం కోసం పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగింది. ఇందులో ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయగలరు.

# కోరుట్ల వార్త

## విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త :






జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల, కథలాపూర్ పోలీస్ స్టేషన్లలో పోలీస్ అమరవీరుల సంస్మరణలో(పోలీస్ ఫ్లాగ్ డే) భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని, పాత నేరస్తులను గుర్తుపట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై ,పోలీసు ఆయుధాల పనితీరు, సంఘవిద్రోహ శక్తుల చేతిలో చనిపోయిన పోలీస్ అమరవీరుల గురించి, భరోసా సెంటర్, షి టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలని, విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఎస్సైలు చిరంజీవి, నవీన్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయం

పోలీసు అమరవీరుల సంస్మరనార్థం కొవ్వొత్తులతో ర్యాలీ.

డిఎస్పీ ఏ.రాములు.





**మెట్ పల్లి,ప్రభాతవార్త:** విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయం అని మెటుపల్లి డిఎస్పీ ఏ.రాములు అన్నారు. అక్టోబర్21 పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా.. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి పట్టణంలో మెటుపల్లి పోలీసులు,రాజకీయ నాయకులు ఆర్టీసీ బస్ స్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం పోలీసు అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మోనం పాటించి నివాళులర్పించారు. ఈసందర్భంగా డీఎస్పీ రాములు మాట్లాడుతూ.. ప్రతి ఏటా అక్టోబర్21న పోలీసు అమలరవీరుల దినత్సోవం జరుపుకుంటాం,ఇందుకు ప్రధాన కారణం 1959,అక్టోబర్ 21, భారత్చైనా సరిహద్దులో ఉద్రిక్తత నెలకొనగా..మిలిటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దులోని భారత భూభాలైన లడఖ్,సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవన్నారు. సరిహద్దు భద్రతాదళం, ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ బలగాలు నిర్వర్తించేవని,1959 అక్టోబరు 21న అక్సాయ్ చిన్లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద విధులు నిర్వహిస్తున్న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందంపై చైనా దళాలు మెరుపుదాడి చేశాయని గుర్తుచేశారు.చైనా రక్షణ బలగాలు సియాచెన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడగా..ఎలాంటి కవ్వింపులు లేకపోయినా చైనా బలగాలు జరిపిన కాల్పుల్లో 10 మంది భారత పోలీసులు బలయ్యారని,పోలీసు అమర వీరులకు సైనిక గౌరవాలతో అంత్యక్రియలు జరిగాయని తెలిపారు.ఈకార్యక్రమంలో మెటుపల్లి సిఐ అనిల్ కుమార్, ఎస్.ఐ కిరణ్ కుమార్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పిజి కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాసివ్ క్లీనింగ్ ప్రోగ్రాం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని శాతావాహన యూనివర్సిటీ పిజి కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్టాండ్ ప్రాంగణంలో మాసివ్ క్లీనింగ్ ప్రోగ్రాంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని బస్టాండ్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో వాలంటీర్లు చెత్తను సేకరించారు. సేకరించిన చెత్తను రామగుండం కార్పొరేషన్లో అప్పగించారు. ఈ సందర్బంగా ఎన్ఎస్ఎస్ స్టేట్ యూత్ ఆఫీసర్ సైదా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఇనుగాల మనోహర్, బస్ డిపో మేనేజర్ నాగభూషణం, నగర డిపూటీ కమిషనర్ ఎన్.వెంకటస్వామి మాట్లాడారు. మాసివ్ క్లీనింగ్ ప్రోగ్రాం !!ఆవశ్యకతను వివరించారు. ప్రజలు బహిరంగ ప్రదేశాలని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. !!ప్లాస్టిక్ ని బహిరంగ




ప్రదేశాలలో పడేయడం వల్ల వచ్చేటువంటి అనర్థాలను వివరించారు. ప్రజలు తాము వాడిన ప్లాస్టిక్ని బహిరంగ ప్రదేశాలలో పార వేయకుండా డస్ట్ బిన్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ 2జె కిషన్ సింగ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వై.ప్రసాద్ డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ సాంబశివుడు, డాక్టర్ నరేష్, దామర కొండ శంకర్ తదితరులున్నారు.

## రక్తదానంతో ప్రాణదాలతవ్వండి

ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్

రక్తదానం చేసిన ముత్తారం యువకులు



**ముత్తారం, ప్రభాతవార్త:** ప్రాణపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానంతో ప్రాణదాలతవ్వాలని ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంథని సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో మంథనిలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలానికి చెందిన యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులు పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్, మంథని సిఐ రాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులను ముత్తారం ఎస్ఐ అభినందిస్తూ మాట్లాడారు. యువత ఎల్లప్పుడూ సమాజ శ్రేయస్సు, రక్షణ, నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరిస్తూ, సమాజాభివృద్ధికి బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

## శ్రీ సత్య సాయి బాబా ఆలయంలో మొక్కలు నాటిన జువ్వాడి


కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్ లో గల శ్రీ సత్యసాయి బాబా ఆలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్, మండల అధ్యక్షుడు కొంతం రాజం, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి మొక్కలు నాటిన వ్యక్తుల అరెస్ట్, రిమాండ్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని హాజీపూర్ లోని ఎస్కే చాంద్ కు చెందిన ఖాళీ స్థలంలో గల తుమ్మ చెట్ల మధ్య ఉత్తరప్రదేశ్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు ఒక కాళీ డ్రమ్ములో 9 గంజాయి మొక్కలను పెంచుతుండగా ఎస్సై ఎం. చిరంజీవి కు నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం సాయంత్రం దాడి చేశారు. మీ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. కోరుట్ల సీఐ సురేష్ బాబు వివరాల ప్రకారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, మీర్జాపూర్ జిల్లా దామన్ గంజ్ గ్రామానికి చెందిన భోలా శంకర్, కైలాష్ కుమార్ !! అప్ప, సాని !! సన్నీ అనే ముగ్గురు వ్యక్తులు తుమ్మ చెట్లలో సుమారు రూ. 90వేల విలువ 9 గంజాయి మొక్కలను నాటినట్లు గుర్తించారు. ఇద్దరు వీఆర్ఏలు, అగ్రికల్చర్ ఆఫీసర్ నాగమణి సమక్షంలో గంజాయి మొక్కలను, ముగ్గురు వ్యక్తుల నుండి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీన పరుచుకుని గురువారం రిమాండ్ కు తరలించారు. ఎవరైనా గంజాయి పండించిన, అమ్మిన, కొన్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కోరుట్ల సీఐ బి సురేష్ బాబు హెచ్చరించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్

*నెక్కొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త*

నెక్కొండ మండలం మైబునాయక్ తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాదావత్ రవి అనారోగ్యంతో మృతి చెందగా నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్లు మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ దూదిమెట్ల కొమరయ్య, మాజీ ఎంపీటీసీ బాధావత్ రవి, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# బీర్పూర్ ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా

1 కోటి రూపాయల నిధులు మంజూరుకు తన వంతుగా కృషి చేస్తా

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయ సేవా ట్రస్ట్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన ధర్మకర్తలను శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ దేవాలయాల్లో రాజకీయాలకు స్థానం లేదని రాజకీయాల్లో సామాజిక సేవా కార్యక్రమాల తోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని అన్నారు. తను సేవ చేయాలని లక్ష్యంతోనే రాజకీయాలకు వచ్చానని ప్రజల సంక్షేమమే తనకు ముఖ్యమని తన నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయమని తెలిపారు. అనునిత్యం ప్రజల్లో ఉండి బీర్పూర్ మండలం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉన్న నిత్యం సేవ చేస్తానని మన హిందూ మతాన్ని ప్రేమిస్తూ అన్ని మతాలను గౌరవించి అన్నదమ్ముల వలె కలిసి ఉండాలనీ తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలు ధర్మం కాపాడే బాధ్యత అందరిపైనా ఉందని కుల మత రాజకీయాల విషయంలో ప్రజలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీర్ పూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం అభివృద్ధికి గతంలో నిధులు మంజూరు చేయటం జరిగింది మరింత అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తానని ఆలయ అభివృద్ధికి



తనవంతుగా ఆలయ అభివృద్ధికి ఒక లక్ష రూపాయలు తక్షణం విరాళం అందజేస్తుననీ, తనతో పాటు భక్తులు దాతల సహకారం తీసుకొని ఆలయ అభివృద్ధికి ట్రస్ట్ సభ్యులు కృషి చేయాలని కోరారు.. బీర్ పూర్ ను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తా అని, టూరిజం శాఖ మంత్రి గారితో మాట్లాడి 1 కోటి నిధులు మంజూరుకు కృషి చేస్తానని, పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, ఈవో శ్రీనివాస్, రఘు ఆలయ నూతన ట్రస్టు సభ్యులు చేర్నేని శ్రీనివాస్, యశోద రమేష్ ,గుమ్మడి రమేష్, పూడూరి గంగమని, చల్లా లక్ష్మణ్, దేవనపెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్తన్న, చల్ల లక్ష్మణ్, ఎనిగంటి సతీష్, చెట్టుపల్లి సత్యనారాయణ, చెన్న గంగాధర్, సామ్రాట్, భీమనాతి లవన్, అల్లెపు సురేందర్, మండల నాయకులు నారపాక రమేష్, సుశీన్, హరీష్, మహిపాల్ రెడ్డి, పర్వతం రమేష్, నరేందర్, మారుతి, ఏనగందుల అశోక్, హరీష్, తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసి లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మక్కలు, వడ్ల కొనుగోలు కేంద్రాలను

ప్రారంభించిన ఎమ్మెల్యే విజ్జన్న

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో గురువారం వ్యవసాయ మార్కెట్ లో డి.సి.ఏం.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ,పోత్కపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ వేణు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు14 శాతం తేమతో ఉన్న మొక్కజొన్న లను కొనుగోలు చేస్తారని ఒక క్వింటాల్ మొక్కజొన్న లకు 2400 రూపాయలు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించింది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు మొక్కజొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు మ బిఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఈ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుంది అన్నారు అదేవిధంగా గత వేసంగి, ప్రస్తుత వర్షాకాలం పంటలకు ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇవ్వబోతుందని త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా



వరి ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిథ్యం రైతుల కోసమే ఆలోచన చేస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప మార్పులు తీసుకువచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసి చైర్మన్ ఈర్ల స్వరూప, డి ఎం ఓ ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య మాజీ సర్పంచులు డాక్టర్ డి రాజన్న, ఆకుల మహేందర్ అంకం రమేష్ పడాల రాజు మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి చొప్పరి సారమ్మ రాజయ్య సింగిల్ విండో వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు సింగిల్ విండో డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ధరూర్ బాలుర వసతి గృహంలో విద్యుత్ ఘాతం తప్పిన ప్రాణాపాయం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లాలోని ధరూర్ బాలుర వసతి గృహంలో సాయంత్రం ఉతికి ఆరేసిన బట్టలు తెచ్చుకోవడానికి డాబా పైకి వెళ్లిన ఉమేష్ అనే ఎనిమిదవ తరగతి విద్యార్థికి అదే సమయంలో వసతి గృహం బయట ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ పేలి నిప్పు రవ్వలు విద్యార్థి పైన పడడం వల్ల స్వల్ప గాయాలు అయ్యాయి వెంటనే హాస్టల్ సిబ్బంది గమనించి వెంటనే బాలుడిని జగిత్యాల హాస్పిటల్లో చికిత్స అందించారు వైద్యులు ఎలాంటి ప్రాణాపాయం లేదని తెలిపారు.

## సాంఘిక సంక్షేమ పాఠశాల నిర్మాణ స్థల పరిశీలన

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** గొల్లపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల భవన నిర్మాణ స్థలాన్ని సాంఘిక సంక్షేమ మరియు మైనార్టీ పాఠశాలల సిఈఎండి షఫీ మియా పరిశీలించారు. వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఈఈ అశోక్ కుమార్, డిఈ సత్యనారాయణ, ఏఈ శ్రీకాంత్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల బుచ్చిరెడ్డి ,భీమ మహిపాల్, నేరెళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో చిన్నారి బాలిక మృతి

తిమ్మాపూర్ లో విషాదం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిట్టల సాన్విత (9) అనే చిన్నారి బాలిక సిరిసిల్ల బైపాస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గురువారం సాయంత్రం మృతి చెందింది. పిట్టల అంజయ్య నీరజల కు ఇద్దరు కూతుళ్లు ఉండగా కూతుళ్లకు జ్వరం వస్తుండగా నీరజ తల్లి గారి గ్రామమైన నిమ్మపల్లికి తీసుక వెళ్ళింది. జ్వరం తగ్గిన అనంతరం నీరజ ఇద్దరు కూతుళ్ల ను తీసుకొని నిమ్మపల్లి నుండి తిమ్మాపూర్ గ్రామానికి వస్తుండగా తెలిసిన వ్యక్తి అజేరియా అనే సుతారి మేస్త్రి ద్విచక్ర వాహనంపై పెద్ద కూతురుని పంపగా సిరిసిల్ల బైపాస్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో వెనుక నుండి వస్తున్న కారు ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. చిన్నారి సాన్విత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తిమ్మాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. గురువారం రాత్రి సాన్విత అంత్యక్రియలను తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించారు. చిన్నారి మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

## సిమ్స్ ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందుకు స్థాన చలనం

-ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా జి.నరేందర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెన్ (సిమ్స్) ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందుకు ప్రభుత్వ వైద్య విద్యా శాఖ స్థాన చలనం కల్పిస్తూ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్. చోంగ్తు ఉత్తర్వులు ఇచ్చారు. ఇదే కళాశాలలో విధులు నిర్వహిస్తున్న బయోకెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ జి. నరేందర్‌ను ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు రామగుండం సిమ్స్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ టి.హిమాబిందు సింగ్‌ను విధుల నుండి తప్పిస్తూ, పెండిరగ్‌లో ఉన్న క్రమశిక్షణా చర్యలకు లోబడి ఉంటుందని తెలిపారు. డాక్టర్ టి.హిమాబిందు సింగ్, అదనపు డిఎంఇ, రామగుండం సిమ్స్‌లోని ప్రస్తుత ఖాళీలో పీడియాట్రిక్స్ ప్రొఫెసర్ (హెచ్‌ఓడి) పదవిలో కొనసాగుతారని, ప్రిన్సిపాల్ పదవికి వ్యతిరేకంగా జీతం, భత్యాలను పొందేందుకు అనుమతి ఇస్తారని తెలిపారు.

## అర్బన్ బ్యాంక్ డైరెక్టర్‌కు నామినేషన్ వేసిన గాదె కార్తీక్ సాయి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ కార్యాలయంలో గాదె వేణుగోపాల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కుమారుడు గాదె కార్తీక్ సాయి గురువారం డైరెక్టర్ పదవికి పోటీ చేయడానికి నామినేషన్ వేశారు .ఈ కార్యక్రమంలో వారి వెంట రవీందర్ రెడ్డి, లక్ష్మణ్ రాజు, ఆనందం, బిట్టు, సన్నీ , శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

## ఆస్తిలో వాటకు మాత్రమే మా బాధ్యత

అమ్మకు అన్నం పెట్టుడు మాకు బాధ్యత లేదు

కొడుకులకు దీటుగా.. తల్లినీ గెంటేసిన కూతురు

ఆర్డిఓ ను ఆశ్రయించిన వృద్ధురాలు

వృద్ధురాలికి న్యాయం చేయాలని ఎన్ హెచ్‌ఆర్‌సి డిమాండ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఆస్తిలో వాట మాత్రమే మా బాధ్యతనీ అన్నం పెట్టుటలో మా బాధ్యత లేదని తల్లిదండ్రులు మేము చూసుకోమని కొడుకులతో సమానంగా కూతుర్లు తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తిని తీసుకొని నవ మాసాలు మోసిన కన్న తల్లిని బయటకు గెంటేసిన సంఘటన రాయికల్ మండల పరిధిలోని భూపతిపూర్ గ్రామం లో జరిగింది. గ్రామానికి చెందిన వృద్ధురాలు రొండ్ల గంగరాజు ఎన్.ఎస్.ఆర్.సి సభ్యులతో కలిసి గురువారం న్యాయం చేయాలని ఆర్డిఓ ను ఆశ్రయించింది. అనంతరం ఎన్ హెచ్ ఆర్ సి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళా విభాగం చైర్మన్, కట్ట అంజలీదేవి జగిత్యాల జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మాంకాళి రాజు మాట్లాడుతూ... గంగరాజు, చిన్న గంగారం దంపతులకు నలుగురు కూతుర్లు ఉన్నారని అందరికీ వివాహం అయిందని చిన్న గంగారం నలుగురు కూతుర్ల లో చిన్న కూతురు సుమలత గ్రామం ఉన్న మామిడి తోట కబ్జా చెయ్యాలని తల్లిదండ్రులకు కావాలని గొడవలు సృష్టించి స్థానికంగా ఉన్న వారసత్వపు ఆస్తిని చిన్న కూతురు భూమి మొత్తం పట్టా చేసుకొని తల్లిని ఇంట్లో నుండి గెంటేశారునీ తెలిపారు. గంగరాజుకు న్యాయం చేయాలని తల్లికి అన్నం పెట్టని చిన్న కూతురు సుమలత చేసుకున్న భూమినీ మొత్తం పట్టా రద్దు చేసి గంగరాజుకు ఇప్పించాలని ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు ఆర్డీవోను కోరారు.

# ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం

**పేద ప్రజలకు బరోసాగా సీఎం సహాయ నిధి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు.**





**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక బరోసాగా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందచేయడం జరుగు తుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని వెంకట్ రెడ్డి గార్డెన్ లో నియోజకవర్గ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు గురువారం సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జువ్వాడి నర్సింగరావు 139మంది లబ్ధిదారులకు గాను రూ.46లక్షల 90వేల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి ప్రజలు అనారోగ్య సమస్యల వల్ల ఇబ్బందుల పాలవుతున్న దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా, వైద్యం, వ్యవసాయం, క్రీడల పట్ల పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల వ్యవధిలో సుమారు రూ. 4,70 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద మధ్య తరగతి ప్రజలు అనారోగ్య సమస్య వల్ల ఆసుపత్రి లో చేరి వైద్యం నిమిత్తం ఖర్చైన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఏవిధంగా జరిగితే ఆ విధంగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవు తున్నాయని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు కూడా త్వరగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం చేయడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసిందని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్నీ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియాన్ని పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. కావున ప్రజ లందరూ ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు విషయం సీఎం రేవంత్ రెడ్డి కి విన్నవించగా, సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ బోరిగం రాజు, కోరుట్ల ఏఎంసి చైర్మన్ అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, నాయకులు బిజ్జారపు శ్రీనివాస్, అబ్దుల్ హఫీజ్, చిలివేరి దిలీప్ గౌడ్, పల్లి శేఖర్ గౌడ్, గూడశ్రీకాంత్, లింగారెడ్డి, తిరుమల గంగాధర్, కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి, కొమ్ముల సంతోష్ రెడ్డి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్, గూడూరి తిరుపతి, సుంకేట ఆనంద్, హరిత, నియోజక వర్గంలో ని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ లో బయోమైనింగ్ పనులు వేగవంతం

**మున్సిపల్ కమిషనర్ మోహన్**





**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి మున్సిపల్ డంపింగ్ యార్డ్ లో సేకరించిన చెత్తను బయోమైనింగ్ ద్వారా రీసైక్లింగ్ చేపట్టినట్లు మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ తెలిపారు. గురువారం పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డ్‌లో ఇప్పటి వరకు 15 శాతం రీసైకిలింగ్ జరిగిందని పేర్కొన్నారు. రీసైక్లింగ్ లో ప్లాస్టిక్ ను వేరుచేసి సిమెంట్ ఫ్యాక్టరీలకు పంపు దామని పేర్కొన్నారు. మిగతాది ఎరువు రూపంలో వస్తుందని తెలిపారు. ఇట్టి ఎరువును జాతీయ రహదారి ఇరువైపులా నాటిన మొక్కలలో మున్సిపల్ నర్సరీలో ఉన్న మొక్కలకు ఎరువుగా వాడతామని పేర్కొన్నారు. నేషనల్ హైవే ఆనుకుని ఉన్న వార్డులలో వర్షాలు విపరీతంగా కురవడంతో మురికి కాలువల దగ్గర పెరిగిన పిచ్చి మొక్కలను గడ్డిని తొలగిస్తున్నట్లు తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, బయో మైనింగ్ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులున్నారు.

# బిఆర్ఎస్ పదేళ్ల పాలన కాగితాలకే పరిమితం

**కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పిడుగు తిరుపతి రెడ్డి.**

మెట్ పల్లి,ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో అభివృద్ధి పనుల మంజూరు కాగితాలకే పరిమితం అయిందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పిడుగు తిరుపతి రెడ్డి అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో చేయలేని పని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 20నెలల్లో జగ్గసాగర్ నుండి కోండ్రికర్ల గ్రామాల మధ్య బీటీ రోడ్డు పనులు ప్రారంభించడం బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక మా నాయకులు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణరావు లను విమర్శించడం సరికాదన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఎలాంటి పదవి లేకున్నా నిరంతరం కృషి చేసే నాయకులు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణరావు లు అని పేర్కొన్నారు. ఈసమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, నాయకులు చిలివేరి దిలీప్ గౌడ్, సురేష్ గౌడ్, మహేందర్, గంగాధర్, మల్లేష్, సుదర్శన్, పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

# మార్కెట్ యార్డుకు పశువులను తరలిస్తే చర్యలు

**మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** మెట్ పల్లి మార్కెట్ యార్డుకు పశువులను తరలిస్తే చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో ఇటీవల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నేపథ్యంలో రైతులు భారీగా మొక్కజొన్నలను మార్కెట్ యార్డ్ కు తీసుకు వస్తున్నారని, అట్టి మొక్కజొన్నలను మార్కెట్ యార్డుకు సమీపంలోని పాడిరైతులకు చెందిన పశువులు మార్కెట్ యార్డ్ లోకి ప్రవేశించి మొక్కజొన్నను తింటున్నాయని, దీనివల్ల రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. సమీపంలోని పశువుల యజమానులు ఉదయం, సాయంత్రం దగ్గర ఉండి పశువులను తమ తమ ఇళ్లకు తీసుకెళ్లాలని సూచించారు. లేనియెడల పశువుల యజమానులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# పాదయాత్ర సజావుగా సాగాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**



**మెట్ పల్లి కల్చరల్, ప్రభాతవార్త :** మెట్ పల్లి నుండి శబరిమల అయ్యప్ప స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర ద్వారా మెట్ పల్లి ప్రాంత అయ్యప్ప స్వాములు బయలుదేరి వెళుతున్న నేపథ్యంలో వారిని పట్టణంలోనే అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం రాత్రి మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కలిసారు. వారి పాదయాత్ర సజావుగా సాగాలని అయ్యప్ప స్వామిని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు మంత్రి అంజయ్య, అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు దొమ్మటి ప్రవీణ్, చేపూరి రాము, పాదయాత్ర ద్వారా బయలుదేరుతున్న స్వాములు పొతుగంటి రాజేందర్, గంగాధర్, రాకేష్, శివకుమార్ తదితరులు ఉన్నారు

# భజరంగ్ దళ్ కార్యకర్తలపై కాల్పులు జరిపిన వారిపై కఠిన చర్యలు

**తీసుకోవాలి బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు డాక్టర్ రఘు**



**మెట్ పల్లి టౌన్ ప్రభాతవార్త :** హైదరాబాద్ శివారు పోచారం మున్సిపల్ పరిధిలో గోవులను చట్టానికి విరుద్ధంగా తరలిస్తున్న ఇబ్రహీం అనే వ్యక్తిని అడ్డుకున్న భజరంగ్ దళ్ కార్యకర్తలు సోనూ సింగ్ అలాగే ప్రశాంత్ సింగ్ పై ఎంఐఎం గుండాలు కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నా మన్నారు. గోవులను కాపాడు తున్న భజరంగ్ దల్ కార్యకర్తలపై కాల్పులు జరపడం ఇది దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుపై కాల్పులు జరిపిన ఎంఐఎం గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపిని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు డాక్టర్ రఘు డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మానం

**బుగ్గారం ప్రభాతవార్త 23** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన సుద్దాల నరేష్ 30సం. తండ్రి సుద్దాల పోచయ్య నరేష్ బతుకుదెరువు కోసం గత కొద్ది కాలంగా హైదరాబాదులోనే పనిచేసుకుంటూ జీవనోపాధి సాధిస్తున్నాడు కాలికి దెబ్బ తగలడంతో 20 రోజులుగా బుగ్గారం ఇంటికిలోనే ఉంటున్నాడు అక్కర నిమిత్తమై ద్విచక్ర వాహనంపై జగిత్యాల వెళ్లి తిరిగి వస్తుండగా కల్లెడ ప్రాంతంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు జగిత్యాల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల, వంతడుపుల,నారెడ్డి పల్లె,రంగం పేట,ఒబులా పూర్, రహీంఖాన్ పేట,కంది కట్కూర్,సిరికొండ తదితర గ్రామాల్లో గురువారం స్థానిక మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ పి ఎం లతా మంగేశ్వరి,మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు కట్ట సౌమ్య,నాయకులు మహేందర్ రెడ్డి,వసుల వెంకటే,అంతగిరి, రాజనీకాంత్,వీరేశం,రాజేశం,మాజీ సర్పంచులు మ్యాకల శ్రీనివాస్ యాదవ్,కేతిరెడ్డి అనసూయ నర్సింహా రెడ్డి,డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, మల్లమారి రాజు,అనిత పాల్గొన్నారు.



# ధాన్యం కేటాయింపుకు...బ్యాంకు గ్యారంటీ ఇస్తేనే ప్యాడి

సిరిసిల్ల ప్రభాతవార్త రాజన్న సిరిసిల్ల జిల్లాలో పౌరసరఫరాల శాఖ వానకాలం సీజన్ కు సంబంధించి కొనే ధాన్యాన్ని రైస్ మిల్లులకు బ్యాంకు గ్యారంటీలు ఇచ్చిన మిల్లర్లకే కస్టమ్స్ మిల్లింగ్ రైస్ (సీఎమ్మార్) కింద కేటాయించనున్నారు.గతంలో బాకీ పడ్డ మిల్లర్లు పూర్తిస్థాయి బ్యాంకు గ్యారంటీ ఇస్తేనే ధాన్యం కేటాయిస్తామన్నారు. ఈ మేరకు కఠిన నిబంధనలో రూపొందించారు. 202425 యాసంగి సీజన్ నుంచి అధికారులు బ్యాంకు గ్యారంటీ తీసుకుంటున్నారు. వానాకాలం సీజన్లో మిల్లర్ల అధికారులతో ఒప్పందం చేసుకొని బ్యాంకు గ్యారంటీ ఇస్తేనే ధాన్యం కేటాయించేందుకు ఉన్నత స్థాయిలో నిర్ణయించారు.నవంబర్ 12లోగా సీఎమ్మార్



ఇవ్వాల్సిందేరాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వం నుంచి తీసుకున్న ధాన్యాన్ని తిరిగి ఇవ్వకుండా డిఫాల్ట్ గా ఉన్న రైస్ మిల్లర్లు నవంబర్ 12 లోగా సీఎమ్మార్ బాకీ ఉన్న రైస్ ని ఇవ్వాలని అధికారులు నోటీసులు జారీ చేశారు.ఇప్పటికే జిల్లా కలెక్టర్ మరియు డిప్యూటీ కలెక్టర్, డీఎస్ఓ అధికారులు మూడు దఫాలుగా డిఫాల్ట్ గా ఉన్న రైస్ మిల్లర్లతో మీటింగు ఏర్పాటు చేసి ప్రభుత్వానికి ఇచ్చే ధాన్యాన్ని ఇవ్వాలని తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారు.

# బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలోఎస్సీ వెల్ఫేర్ సంక్షేమ వసతి గృహంలో బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా బాలలకు వారి హక్కుల గురించి వివరించారు.ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల తీరును విద్యార్థులకు తెలియజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, బాలల కలిపిస్తున్న హక్కులు గురించి విద్యార్థులకు తెలిపారు.డ్రగ్స్ వలన కలిగే నష్టాలు ఇబ్బందులు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పద్మ,ఉమెన్ ఎంపవర్మెంట్ కో ఆర్డినేటర్ రోజా,చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ స్రవంతి,కమ్యూనిటీ ఎడ్యుకేటర్ జనార్దన్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని వెల్జీపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం క్రీడా దుస్తులు అందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు తంగేడ అన్నపూర్ణ దాదాపు 11 వేల రూపాయలు విలువ చేసే దుస్తులను స్వంత ఖర్చులతో అందించారు.వితరణ కార్యక్రమానికి స్థానిక విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ అతిథిగా పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి రెడ్డి,ఉపాధ్యాయులు హరికృష్ణారెడ్డి,కుమారస్వామి, శ్రీనివాస్,రమేష్,విద్యార్థులు ఉన్నారు.

# చీరల ఉత్పత్తులను పరిశీలించిన సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలో ఉత్పత్తి అవుతున్న ఇందిరా మహిళ శక్తి చీరల ఉత్పత్తి చేస్తున్న యూనిట్లను సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ పరిశీలించారు. పరిశీలనలో భాగంగా యూనిట్లలో మహిళా శక్తి చీరలను ఉత్పత్తి చేస్తున్న ఆసాములు మరియు కార్మికులతో మాట్లాడి వస్త్ర ఉత్పత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూనిట్ల వద్ద ఉన్న మహిళలను కలిసి ఉత్పత్తి అవుతున్న మహిళ శక్తి చీరల పై వారి అభిప్రాయం తెలుసుకోవడం జరిగింది. అలాగే సిరిసిల్లలోని వస్త్ర ప్రొక్యూర్మెంట్ గోదాం మరియు ప్రాసెసింగ్ యూనిట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో టీజీస్కో జీఎం వెంకటేశ్వర్ రావు, సహాయ సంచాలకులు జి. రాఘవ రావు గారు, డి ఆర్ డి ఓ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలి

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి అన్నారు.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె ప్రారంభించారు.మధ్య దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని,ప్రభుత్వం నిర్వహించే కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని సూచించారు.రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో ఏవైనా సమస్యలు ఉంటే నిర్వాహకులు నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,ఏఎంసీ డైరెక్టర్ పొన్నాల పరశురాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్,నాయకులు మచ్చ శ్రీనివాస్,పెద్దూరి తిరుపతి,ఎగుర్ల ప్రశాంత్,కరుణాకర్,లింగాల భూపతి,రెడ్డి పరశురాములు,రాపల్లి ఆనందం, చందు,మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# వరి వంగడాలపై క్షేత్ర సందర్శన

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని కందికట్కూర్ మరియు పొత్తూర్ గ్రామాలలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్త డా.కె.మదన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన రైతులు సాగు చేస్తున్న విత్తనోత్పత్తి క్షేత్ర దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరి పరిశోధన విభాగం,హైదరాబాద్ నుండి విచ్చేసిన డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా వానకాలంలో రైతులకు పంపిణీ చేసిన నాణ్యమైన వరి విత్తనాలను పండిస్తున్న రైతుల నుండి ఆయా గ్రామాలలోని మిగతా రైతులందరూ కూడా ఈ విత్తనాన్ని తీసుకొని మంచి దిగుబడులు పొందాలని సూచించారు. అలాగే వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో గల పరిశోధన స్థానాల నుండి విడుదలకు సిద్ధంగా ఉన్న చిరు సంచి దశ వరి వంగడాలను రైతులు ప్రోత్సహించాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రజనీకాంత్,వ్యవసాయ పరిశోధన స్థానం కూనారం శాస్త్రవేత్త సతీష్ చంద్ర,వరి పరిశోధన స్థానం హైదరాబాద్ శాస్త్రవేత్తలు శ్రీధర్ సిద్ది, కిరణ్ బాబు,మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి లలిత,విద్యార్థినిలు మరియు రైతులు పాల్గొన్నారు.




# పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్ పి మహేష్ బాబాసాహెబ్ గీతే ఆదేశాల విద్యార్థులకు గురువారం వ్యాస రచన పోటీ నిర్వహించినట్లు స్థానిక ఎస్ ఐ అశోక్ తెలిపారు.మండల కేంద్రంలోని వాణి నికేతన్, కేరళ హై స్కూల్,జిల్లా పరిషత్ పాఠశాల,రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ నిర్వహణ, నివారణలో పోలీస్ పాత్ర అనే అంశంపై పోటీ నిర్వహించారు.మొదటి మరియు రెండవ బహుమతి పొందిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఎస్ పి చేతుల మీదుగా అవార్డు ప్రధానం జరుగుతుందని పేర్కొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలం లోని ఒబులాపురం గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ సిబ్బంది వేతనాలు స్వాహా చేసిన పంచాయతీ కార్యదర్శి సయ్యద్ ముక్తార్ అహ్మద్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ అశోక్ తెలిపారు.ప్రస్తుతం వీర్నపల్లి మండలములో పని చేస్తున్న కార్యదర్శి గతంలో ఒబులాపురం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన సమయంలో 2025 సంవత్సరంలో జనవరి నుండి మే నెల వరకు ఐదుగురు మల్టీపర్పస్ సిబ్బంది జీతాలు చెల్లించకపో వడముతో అప్పటి కలెక్టర్ కి ఫిర్యాదు చేశారని తెలిపారు.పంచాయతీ శాఖ అధికారులు చేసిన విచారణలో కార్యదర్శి ఒక లక్ష 42 వేల రూపాయలు వ్యక్తి గత అవసరాలకు వాడుకున్నట్లు బయట పడిందన్నారు.మండల పంచాయతీ అధికారి మాణిక్యరావు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు తగిన సాక్ష్యాధారాలు సేకరించిన అనంతరం గురువారం కార్యదర్శిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నాణ్యమైన విద్యుత్ అందించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని పెద్ద లింగాపూర్ లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి త్రీ పేజ్ విద్యుత్తును అందించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి గన్నారం నర్సయ్య డిమాండ్ చేశారు.గురువారం ఆసుపత్రిని సందర్శించారు. కోటి 56 లక్షల రూపాయలతో నిర్మించిన ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం చాలా బాధాకరమని,నిరంతరం విద్యుత్ సరఫరా లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండాల్సిన వ్యాక్సిన్ మండల కేంద్రంలో నిలువ పెట్టడం ఏమిటని ప్రశ్నించారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా లేక ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమా తెలియడం లేదన్నారు.ఇప్పటికైనా ప్రజాప్ర తినిధులు మరియు అధికారులు స్పందించి నిరంతరం విద్యుత్ అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కొమ్ముల ఎల్లయ్య,బాబు,అజయ్ వెంకటేష్,శ్రావణ్, భాను పాల్గొన్నారు.



# నా పెయిడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలి

-రైతులు కొనుగోలు కేంద్రాలలోనే మొక్కజొన్న విక్రయించాలి
-కొనుగోలు కేంద్రాలలో ఎకరాకు 30 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేయాలి
-మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





నా పెయిడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని గురువారం మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మొక్క జొన్న తేమశాతాన్ని జీవన్ రెడ్డి తేమశాతం యంత్రంతో పరిశీలించారు. ఎకరానికి 18 క్వింటాళ్ల వరకు మాత్రమే మొక్కజొన్న మాత్రమే కొనుగోలు చేస్తున్నారనీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.తేమ శాతం వచ్చిన మొక్కజొన్న తక్షణమే కొనుగోలు చేయాలని సూచించారు.రైతులకు మద్దతు ధర లభించాలంటే కొనుగోలు కేంద్రాలు ఉంటేనే సాధ్యం అవుతుంది.. రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయడం పై హర్షం వ్యక్తం చేస్తున్నాం.గతంలో కేంద్రం నా ఫెడ్ ద్వారా కొనుగోలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి నా ఫెడ్ మద్దతుగా ఉంటే అపరిమితంగా కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. దళారులను నిలువరించేందుకు ప్రభుత్వం మొక్కజొన్న విక్రయించే రైతు లు ఆన్లైన్ లో స్లాట్ బుక్ చేసిన తర్వాత మార్కెట్ కు తీసుకువచేలా చర్యలు చేపట్టడం హర్షణీయం.మొక్కజొన్న కొనుగోలు పై విధించిన 18 క్వింటాళ్ల కొనుగోలు పరిమితిని సడలించి, 30 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు లేఖ రాశామన్నారు. వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి, నా ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేలా కృషి చేయాలన్నారు.ఉత్తర తెలంగాణ జిల్లాలలో మొక్కజొన్న పై అవగాహన పెరిగి, కొయ్య మొక్క సాగు చేస్తుండడం తో పెట్టుబడి వ్యయం తగ్గడంతో పాటు, దిగుబడి పెరుగుతుంది.ఈమొక్కజొన్న ఎకరానికి 30 నుండి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంటే 18 క్వింటాళ్ల కొనుగోలు పరిమితి తో రైతులు దళారీల బారిన పడి నష్టపోయే అవకాశం ఉంది.మొక్కజొన్న కొనుగోలు పై18 క్వింటాళ్ల పరిమితి నిబంధన సడలించాలని అన్నారు..రైతులు సేంద్రీయ ఎరువుల వినియోగం పెంచాలని సూచిస్తున్న కేంద్ర ప్రభుత్వంరసాయనిక ఎరువులకు కల్పిస్తున్న రాయితీని సేంద్రీయ ఎరువులకు కల్పిస్తే రైతులు సేంద్రీయ ఎరువుల వైపు మల్లె అవకాశం ఉంటుందని అన్నారు.రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు.అమెరికాతో ఒప్పందంలో భాగంగా మొక్క జొన్న దిగుమతి చేసుకునేందుకు సుముఖంగా ఉన్నట్లు పత్రికల్లో చూశానని, విదేశాల నుండి మొక్క జొన్న దిగుమతి చేసుకుంటే, స్థానికంగా మొక్క జొన్న డిమాండ్ పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మొక్కజొన్న కొనుగోలు ఎకరానికి 18 క్వింటాళ్ల కొనుగోలు సడలించాలని కోరుతూరాసిన లేఖను మార్కెట్ కార్యదర్శికి అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని సూచించారు.కార్యక్రమంలో జున్ను రాజేందర్, అల్లాల రమేష్ రావు ధర రమేష్ బాబు, మంజుల రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్ల హక్కుల రక్షణకు కృషి

## సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

సీనియర్ సిటిజెన్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో టాస్కా జిల్లా స్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర సంఘానికి ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికయిన మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికయిన రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత్ రెడ్డి లకు పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సమస్యల పరిష్కారం, సంక్షేమము కోసం ప్రత్యేకంగా సీనియర్ సిటిజెన్స్ కమిషన్ వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఆ కమిషన్ చైర్మన్ గా తమ రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ను నియమించాలన్నారు.వృద్ధ తల్లిదండ్రులను నిరాదరించే ఉద్యోగుల వేతనాల లో నుంచి ప్రతి నెల 10శాతం మినహాయించి ఆ తల్లిదండ్రులకు అంద జేసేలా చట్టం తెస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల తమ అసోసి యేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన



కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం. డీ. యా కూబ్, కోశాధికారి వెల్ ముల ప్రకాష్ రావు, ఆర్గనై జింగ్ కార్యదర్శులు పి. అశోక్ రావు, కే. సత్యనా రాయణ,పట్టణ అధ్యక్షులు మానాల కిషన్, టీసీ మహిళా జేఏసి అధ్యక్షు రాళ్ల కస్తూరి శ్రీమంజరి, గంగము జలజ, సీనియర్ సిటిజన్స్ మహిళా కార్యదర్శి బి. కరుణ, మండల అధ్యక్షురాలు రాధ, మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు కొక్కుల అంజనేయులు, మైనారిటీ నేతలు జాఫర్, యాకూబ్ హుస్సేన్, సయ్యద్ యూసుఫ్, వజీర్, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏ సీ అధ్యక్షులు ధోనూరి భూమాచారి, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



# ముగిసిన జగిత్యాల జిల్లా స్థాయి క్రీడా పోటీలు

-ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేష్

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రం లో నిర్వహిస్తున్న మై భారత్ (మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ , స్పోర్ట్స్, హోమ్ మై అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా), డిస్ట్రిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్, గురువారం ముగింపుకు చేరుకుం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేష్ విచ్చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, కార్యక్రమంలో భాగంగా క్రీడా పోటీల్లో వాలీబాల్ విభాగంలో వెల్గటూర్ జట్టు ప్రథమ స్థానంలో, గొల్లపెల్లి ద్వితీయ స్థానంలో , కబడ్డీ విభాగంలో బీర్పూర్ ప్రధాన స్థానంలో మరియు ధర్మపురి ద్వితీయ స్థానంలో నిలిచాయి, మహిళా విభాగం కబడ్డీ తాటి పెల్లి ప్రధాన స్థానంలో జగిత్యాల ద్వితీయ స్థానంలో నిలిచాయి అతలాటిక్స్ లో బ్యాడ్మింటన్ మధు, చందు పరుగు పందెంలో అభి, అరవింద్ షాట్ పుట్లో మనోహర్, సాయి విజేతలుగా నిలిచారు , విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథులు జగిత్యాల జిల్లా చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేష్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో మేరా మైభారత్ జగిత్యాల్ జిల్లా వాలంటరీ మారం గణేష్, ఎన్ఎస్ఎస్ వింగ్ తిరుపతి , మధులిక పీఈడీలు మరియు ఆర్గనైజర్లు, రవితేజ, హరీష్ , ఆదిత్య , చందు, సాగర్ ,మధు తదిత రులు పాల్గొన్నారు.

# డిజిపి శివధర్‌రెడ్డిని కలిసిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర కొత్త డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)గా నియమితులైన లాల్బి. శివధర్ రెడ్డి మాజీ మంత్రివర్యులు , తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ , వ్యాపారవేత్త ప్రమోద్ అగర్వాల్ హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జి. రాజేశం గౌడ్ మాట్లాడుతూ, శివధర్ రెడ్డి అనుభవం, కృషి, ప్రజాభిమానంతో తెలంగాణ పోలీసు వ్యవస్థ మరింత ప్రతిష్టాత్మకంగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే నూతన డిజిపికి దీపావళి పండుగ శుభాకాంక్షలు కూడా తెలిపారు. శివధర్ రెడ్డి ఈ సందర్భంలో తమను మర్యాదపూర్వకంగా కలిసినందుకు ధన్య వాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

## -అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి -ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాంగ్రెస్ హయాంలోని పట్టణాల అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 38వ వార్డులో గురువారం 30 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు,37 వ వార్డులో 10 లక్షలతో డ్రైన్ స్లాబ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .అంతకముందు 38వ వార్డు లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,అనంతరం పెద్దమ్మ తల్లి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నీ కోరగానే జగిత్యాల కు 50 కోట్ల నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు.మోతే మాల వాడ ప్రాంతంలో మహిళ సంఘం భవనానికి నిధుల మంజూరుకు కృషి చేస్తా...జగిత్యాల పట్టణాన్ని సుందరంగా మార్చడం లో మహిళలు, ప్రజల పాత్ర కీలకం.తడి పొడి చెత్త సేకరణలో మున్సిపల్ కార్మికులకు ప్రజలు సహకారం అందిం చాలి..జగిత్యాల పట్టణ అభి వృద్ధికి నిరంతరం కృషి చేస్తా... తెలంగాణ రాష్ట్రంలో ఉచిత కరెంట్, మహిళలకు ఫ్రీ బస్సు, ఇందిరమ్మ ఇండ్ల,200 కోట్ల తో నూతన హాస్పి టల్కు నిధుల మంజూరు ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారు. పేదల ప్రజల పక్షాన అం డగా ఉంటా,అర్హులు అందరికి



ఇంది రమ్మ డబల్ బెడ్ రూం ఇండ్ల ను మం జూరు చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,డి ఈ ఆనంద్,ట్రీ అనిల్, టి పి ఎస్ శ్రీకర్,మాజీ కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్, సంధ్య కిషోర్, మాజీ వైస్ ఎంపీపీ సురేందర్ నాయకులు నకుమల్ల లక్ష్మి నారాయణ, పోతునుక మహేష్, రాజు,వెన్నెల నరేందర్, భరత్,ఓం ప్రకాష్,దాసరి సుభాష్, అజీజ్,అనిల్, ఆడెపు సత్యం,చారి,మున్సిపల్ అధికారులు మాజీ కౌన్సిలర్ లు పట్టణ వార్డు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు, విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా, డాగ్ స్క్వాడ్ (పోలీసు జాగిలాలు), ఆయుధాలు, అన్ని రకాల తుపాకులు, అల్లర్ల నియంత్రణకు వినియోగించే స్మోక్ గన్, షెల్స్, బాంబు నిర్వీర్య విభాగం యొక్క పని విధానాన్ని వివరించారు. అలాగే, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, పోలీసులు వినియోగించే కమాండ్ కంట్రోల్ వాహనం, అల్లరిమూకలను చెదరగొట్టేందుకు వినియోగించే స్మోక్ షెల్స్ ను పేల్చేందుకు వీలుగా వుండే వజ్ర వాహనం ప్రదర్శనలో ఉంచారు. షీ టీం, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, యాంటీ నార్కోటిక్ సెల్, ట్రాఫిక్ విభాగానికి సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, విద్యార్థులకు వాటి గురించి పూర్తి వివరాలు అందించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలు తెలిపే స్టాల్‌ను విద్యార్థులు ఆసక్తిగా సందర్శించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో , కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.





## కరీంనగర్ వార్త

## అచీవర్స్ విద్యార్థులు పోలీస్ స్టేషన్ సందర్శన

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ వారు నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందనీ ఒక ప్రకటనలో స్కూల్ యాజమాన్యం పేర్కొంది. అందులో భాగంగా విద్యార్థులు మొదటగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించగా అక్కడ కంప్లైంట్ ఇచ్చిన సమయం నుండి నేరం చేసిన వారిని కోర్టులో హాజరు పరిచే వరకు ఎలాంటి విధానం అవలంబిస్తారో పోలీసులు వివరించారు. నేరం రుజువు చేసే క్రమంలో ఆధారాలు సేకరించి ఇన్వెస్టిగేషన్ ఎలా చేస్తారో తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసినటువంటి ఆయుధాల ప్రదర్శన, షి టీమ్స్ వారి విధులు, మందు పాతరలను వెలికి తీసే విధానము, సైబర్ క్రైమ్, సమాచారం చేరవేసే పద్ధతిని ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరిగిందనీ తెలిపారు. విద్యార్థులకు పోలీస్ స్టేషన్ గురించి అవగాహన కల్పించినందుకు పోలీస్ శాఖ వారికి పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలియజేశారు.



## బిసి రిజర్వేషన్ల సాధనకై ఐక్య పోరాటాలు చేపట్టాలి

### ఎఐఎఫ్ బి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోజిరెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పరిచే వరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఉద్యమించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్(ఎఐఎఫ్ బి)రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారంకరీంనగర్ నగరంలోని కృషి భవన్ లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీసీల ద్రోహులు ఎవరనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సమన్వయకర్తగా వ్యవహరించిన అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లును, ఆర్డినెన్స్ ను అడ్డుకుంటూ ఇంకోవైపు రాష్ట్రంలో బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తుందనీ ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా పోరాడితేనే బీసీ రిజర్వేషన్లు సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో బీసీ సంఘాలు, అభ్యుదయవాదులు, ప్రజాతంత్రవాదులు భాగస్వాములు కావాలని కోరారు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా చట్టం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ ఆరు మాసాలు గడిచినప్పటికీ ఎటు తేల్చకుండా ఉండడంతో మంత్రివర్గం ఆర్డినెన్స్ ను ఆమోదించి గవర్నర్‌కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపించారని గుర్తు చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేసిందన్నారు. ఆ జీవోపై హైకోర్టు స్టే విధించిందని చెప్పారు. ఆ స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే ఆ పిటిషన్‌ను తిరస్కరించిందని వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందనీ, బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఆ పార్టీపైనే ఉందన్నారు. రాష్ట్రంలో బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారన్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని బీజేపీ ప్రజాప్రతినిధులు అడుగుతారా? అని ప్రశ్నించారు. బీసీ జేఏసీ నేతలు ఆలోచించాలనీ, కేంద్రం తీరుకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలనీ, కేంద్రంపై పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, ఏఐఎస్బి కేంద్ర కమిటీ సభ్యుడు కె తేజ్ దీప్ రెడ్డి, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. పద్మాకర్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి పురమల శ్రీనివాస్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్లాల శ్రీనివాస్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు




## ఓపెన్ హౌస్ లో పాల్గొన్న అల్ఫోర్స్ విద్యార్థులు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

సమాజ అభివృద్ధిలో పోలీసు పాత్ర చాలా ఆదర్శనీయమైనదని, శాంతిభద్రతలను సంరక్షి ంచడంలో వారి పాత్ర స్ఫూర్తిదాయకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానం నుండి పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు బయలుదేరేముందు వారితో ముఖాముఖి నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పోలీసుల విశిష్టతను, సార్థకతను తెలియపరచడానికి ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలాంను అభినం దించారు. పోలీసుల పాత్ర చాలా విశిష్టమైనదని వారు తీసుకున్నటువంటి చొరవతో సమాజంలో ప్రతి ఒక్కరూ వారి కార్యకలాపాలను సజావుగా శాంతియుత వాతావరణంలో కొనసాగి స్తున్నారని తెలిపారు. శాంతిని పరిరక్షి ంచడంలో, చెడు అలవాట్లకు అడ్డుకట్ట వేయడంలో, యువతను ప్రేరేపించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని పోలీస్ సేవలను కొనియాడారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమం లో పాల్గొనడం బాధ్యతయుతంగా, స్ఫూర్తిదాయకంగా భావిస్తున్నామని చెప్పారు.



## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన వైస్ చాన్సలర్

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో అక్టోబర్ 17 నుండి ఎల్ఎల్ బి నాల్గవ సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య యు. ఉమేష్ కుమార్ పరీక్ష కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు గురువారం చేపట్టారు. అందులో భాగంగా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పరీక్షలు ముగిసిన అనంతరం మూల్యాంకనం తొందరగా చేపట్టి ఫలితాలను సకాలంలో వెల్లడిస్తామని వైస్ చాన్సలర్ తెలిపారు. మాస్ కాపీయింగ్ చేస్తూ పట్టుబడిన నలుగురు విద్యార్థులను డిబార్ చేయాలనీ ఆదేశించారు. ఈ తనిఖీలో రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవి కుమార్, ఓఎస్డి డా. హరికాంత్, పాల్గొన్నారు.



## ఎల్ యం డి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఎల్ఎండి కాలనీ పోలీస్ స్టేషన్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో సిఐ. సడన్ కుమార్, ఎస్సై శ్రీకాంత్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తిమ్మాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ యొక్క ఫంక్షనింగ్, డయల్ 100, షీ టీమ్స్, భరోసా, సైబర్ అవేర్నెస్, యాంటీ డ్రగ్ అవేర్నెస్, వంటి అంశాలపై సిఐ సడన్ కుమార్, ఎస్ఐ శ్రీకాంత్ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా స్కూల్ పిల్లలతో డైల్ 100 టెస్ట్ కాల్ చేయించి వారికి డయల్ 100 పై అవగాహన కల్పించడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్, లాకప్, ఇతర విషయాలపై వారికి అవగాహన కల్పించడం జరిగింది. సిఐ సడన్ కుమార్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి మంచి నడవడికతో చదువుకుంటూ ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని వారి తల్లిదండ్రుల కలలు నెరవేరుస్తూ దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.



# జమ్మికుంటలో గంజాయి కిక్కు..
# హుజురాబాద్‌లో జోరుగా పేకట ఆటలు..

## మత్తులో ముగ్గురిని చితకబాదిన ఆకతాయిలు..
## పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తల్లిదండ్రుల ఊదాసిన వైఖరి, తోబట్టువుల పట్టింపులేని తనం.. చట్టరిత్యా పోలీసుల భయం.. లేకపోవడంతో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో కొంత మంది ఆకతాయిలు గంజాయి సేవిస్తూ ఆ మత్తులో ఇష్టారాజ్యంగా ద్విచక్ర వాహనాలపై సంచరిస్తూ గురువారం కృష్ణకాలనీ, కెవికె రోడ్డులో దారిన వెళ్లే.. ఒక మున్సిపల్ ఉద్యోగిని, మరో ఇద్దరు వృద్ధులను ఆరుగురు వ్యక్తులు ముగ్గురిని వేరు వేరు చోట్ల అసందర్భంగా వారిపై దాడి చేసి, వారు ఒళ్లు చిట్లిపోయేలా, రక్తాలు కారేలా ఒంటి మీద బట్టలు చినిగిపోయేలా చితకబాదిన సంఘటన జమ్మికుంట పట్టణంలో పట్టణ ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేసింది. వివరాల్లోకి వెళ్తే.. మున్సిపాలిటీలో పనిచేసే ఎర్రం రాజు దేవేందర్ రాజును అకారణంగా ఆకతాయిలు చితకబాదగా, మరోచోట అదే ఆరుగురు వ్యక్తులు దారిన పోయే యండి జాహీర్, యండి సిరాజ్‌లను ఒళ్లు చిట్లిపోయేలా చితకబాది ఆకతాయిలు బెదిరింపులకు గురిచేయడంతో దారిన పోయే వారు అక్కడ ఏం జరుగుతుందోనన్న భయంతో ఆ పక్కనుండే సైడ్ అయిపోయినట్లు ప్రత్యేక్ష సాక్షులు తెలిపారు. జరిగిన సంఘటనపై ముగ్గురు బాధితులు జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో సిఐ రామకృష్ణగౌడ్‌కు ఫిర్యాదు చేసారు. ఇది ఇలా ఉండగా, గత కొంత కాలంగా జమ్మికుంట పట్టణంలో రైల్వే, ఆర్టీసీ బస్సు సౌకర్యం ఇతర జిల్లాలతో సంబంధాలు ఉండడం ఈ పరిధిలో జమ్మికుంట, బిజిగిరిషరీఫ్, ఉప్పల్ రైల్వేస్టేషన్‌లు ఉండడం వల్ల చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల మీదుగా సుదూర ప్రాంతాల నుండి గంజాయి రవాణ చేసే వ్యక్తులు ఈ పట్టణాన్న కేంద్రంగా చేసుకుని పలు ప్రాంతాలకు ఇక్కడ నుండి తరలిస్తు ఉంటారు. ఆ దిశలోనే కొద్ది రోజుల క్రితం ఆంధ్ర ప్రాంతం నుండి జమ్మికుంటకు వచ్చిన కరీంనగర్ తరలిస్తుండగా స్పెషల్ పార్టీ పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసారు. ఇటీవల కాలంలో కొంత మంది యువత ఆకతాయిలుగా మారి, ద్విచక్రవాహానాలపై ఇష్టారాజ్యంగా పట్టణ శివారులలో సంచరిస్తూ గంజాయి సేవిస్తున్నట్లుగా పట్టణ ప్రజలు బాహటంగా చర్చించుకుంటున్నారు. డిగ్రీ కళాశాల మైదానం, కెవికె, ఆటోనగర్, ఇందిరమ్మ ఇండ్ల గృహా సముదాయం ప్రాంతాలలో విచ్చలవిడిగా మద్యం తాగుతూ, బీర్ బాటిళ్లను పగులగొట్టిన సంఘటనలు కొకొల్లలు. యువతకు గంజాయి ఎక్కడి నుండి వస్తుందన్న విషయం ఇంత వరకు పోలీసులు కచ్చితంగా నిర్ధారించలేకపోతున్నారు. ఇది ఇలా ఉండగా, పట్టణంలోని కొన్ని కాలనీలలో వారి స్వగృహాలనే పేకాట శిబిరాలుగా మార్చుకుని, డబ్బులు పెట్టి పేకాటలు ఆడుతున్నట్లు పట్టణ ప్రజలు బాహటంగా చెబుతున్నారు. మత్తు పదార్ధాల వల్ల విచ్చలవిడితనాన్ని గుట్కా, ఖైనీ దొరకని ప్రదేశం అంటూ లేదు. ఇన్ని జరుగుతున్న పోలీసులు కొరడ ఝుళిపించవల్సిన చోట ఝులిపించకుండా సివిల్ పంచాయితీల వైపై మొగ్గు చూపుతున్న పట్టణ, మండల ప్రజలు బాహటంగా చర్చించుకుంటున్నారు.






**సిఐ రామకృష్ణ గౌడ్ వివరణ..**

జమ్మికుంట పట్టణంలో గురువారం ఆకతాయిలు అకారణంగా ముగ్గురు వ్యక్తులను చితకబాదిన సంఘటన వాస్తమేనని, వారి గంజాయి తాగరా..? లేదా..? అన్న విషయం వారిని అదుపులోకి తీసుకున్నాక, పరీక్షలు నిర్వహించాక బయట పడుతుందని, బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని, శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే ఎవరిని ఉపేక్షంచేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ రామకృష్ణ గౌడ్ ప్రభాతవార్తకు తెలిపారు.

**హుజురాబాద్‌లో.. జోరుగా..**

నియోజకవర్గ కేంద్రమైన హుజురాబాద్ పట్టణంతో పాటు పట్టణ శివారులో చాలా కాలంగా రాజకీయంగా మంచి పలుకుబడి కల్గి ఉండి, నిన్నమొన్నటి వరకు అనేక పదవులు ఏకచక్రదీపత్యంగా చక్రం తిప్పిన పెద్ద మనుషుల కనుచూపుల్లోని పగలు, రాత్రి అనే తేడా లేకుండా పేకాట ఆటలను జోరుగు ఆడుతున్నట్లు పట్టణంలో ప్రజలు బాహటంగా విమర్శిస్తున్నారు. కొంత మంది నేతలకు పట్టణంలో రెండు నుండి నాలుగు గృహాలు ఉండడంతో ఎక్కడో ఒక చోట రహస్యంగా పేకాట నడిపిస్తున్నారని, గతంలో కొంత కాలం క్రితం ఆ పెద్ద మనుషుల ఇండ్లల్లో పేకాట ఆడుతూ పట్టుబడిన వారి తీరులో ఇంత వరకు మార్పు రానట్లు హుజురబాద్ పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. పట్టణ శివారులోని స్మశానవాటిక, రంగనాయకుల గుట్ట ప్రాంతాలలో పట్ట పగలు పేకాట ఆడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. హుజురాబాద్, జమ్మికుంట

ప్రాంతాల నుండి పేకాటపై ఆసక్తి ఉన్న కొంతమంది వ్యక్తులు కరీంనగర్, వరంగల్ లాంటి పట్టణాలకు పేకాట ఆడటానికి వెళ్తుంటారని, మరికొంత మంది ఇక్కడ నుండి నెలకు ఒకటికి రెండు సార్లు గోవాకు వెళ్లి కసినోలో ఆటలు అడుతున్నట్లు పలువురు మీడియా దృష్టికి తీసుకెళ్లారు బయటి రాష్ట్రాలలో ఎక్కడ ఏ ఆటలు ఆడిన సంబంధం లేదు కానీ, చట్టవిరుద్ధమైన మాదకద్రవ్యాల రవాణా, గంజాయి సేవించడం విచ్చలవిడిగా గుట్కా విక్రయించడం, ఇండ్లలో పేకాట శిబిరాలు నిర్వహించడంపై హుజురాబాద్, జమ్మికుంట పోలీసులు ఉక్కుపాదం మోపాలని రెండు పట్టణాలకు చెందిన పేకాటలో నష్టపోయిన కుటుంబాల మహిళలు పోలీసులకు చేతులెత్తి మొక్కుతున్నారు. హుజురాబాద్ పట్టణంలో ఆ నేతల కనుచూపుల్లోనే పేకాట జరుగుతుందని, పలు ప్రాంతాల నుండి ఇక్కడికి కొందరు వచ్చిపోతుంటారని ఆ కాలనీ వాసులు వాపోతున్నారు. జిల్లా పోలీస్

ఉన్నతాధికారులు జమ్మికుంట, హుజురాబాద్‌లపై దృష్టి సారించి, పెట్రోలింగ్ పంచాలని జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. హుజురాబాద్ ప్రాంతం నుండి వాహనాలలో మహారాష్ట్ర వరకు పేకాట ఆడటానికి తీసుకుపోయే ఏజెంట్లు ఉన్నారంటే అతిశయోక్తికాదు.. నాలుగు రోజుల క్రితం ఆకతాయిలు మండల విద్యాధికారి కార్యాలయం గేటు ముందు మద్యం తాగి సీసాలను వరుస క్రమంలో పెట్టిన సంఘటన, సీసాలు పగులగొట్టిన సంఘటన పట్టణ ప్రజలు ఇంక మర్చిపోలేదు.

# హుజూరాబాద్ వార్త

## వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన.. చైర్ పర్సన్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఈ ఖరీఫ్ సీజన్‌లో అతివృష్టి, అనావృష్టిల వల్ల అంతంత మాత్రంగా రైతుల చేతికి అందివస్తున్న మొక్కజొన్న పంటను రైతులు ఆరుబయట అమ్ముకుని మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం సహాకార మార్కెట్ సొసైటీల ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు కరీంనగర్ జిల్లా



కలెక్టర్ పమేలా సత్పతి ఆధేశాల మేరకు గురువారం జమ్మికుంట వ్యవసాయ కాటన్ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు 2400 రూపాయలకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్బంగా చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న, వైస్ చైర్మన్ ఎర్ర సతీష్‌రెడ్డిలు మాట్లాడుతూ రైతులు అవసరాల నిమిత్తం బయట బ్రోకర్లను క్యాన్‌వాసింగ్ ఏజెంట్లను ఎవరిని సంప్రదించకుండా నేరుగా తమ మక్కజొన్నలను ఎండలో ఆరబెట్టి తేమ లేకుండా శుద్ధి చేసి మార్కెట్‌కు తీసుకువస్తే.. ప్రభుత్వ మద్దతు ధరలకు కొనుగోలు చేస్తామన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని అవసరాల కోసం అగ్గువ, సగ్గువ అమ్ముకోవద్దని స్వప్న విజ్ఞప్తి చేసారు. రైతులకు చేతికి వచ్చిన ప్రతి మొక్కజొన్న గింజను చివరి వరకు మద్దతు ధరలకు కొనుగోలు చేస్తామని ఆమె రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ గ్రేడ్ - 2 కార్యదర్శి రాజ, సెంటర్ ఇంచార్జి ఎగిత అశోక్, పలువురు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముదిమాణిక్యం దేవాలయంలో చోరి

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో బుధవారం రోజున దొంగతనం చోటుచేసుకుంది. గుర్తు తెలియని దుండగులు ఆలయంలోని హుండీని పగులగొట్టి సుమారు 5 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ 4,000 నగదును దోచుకెళ్లినట్లు తెలిసింది. ఈ ఘటనపై ఆలయ కమిటీ సభ్యులు చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దొంగల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చిగురుమామిడి ఎస్సై ఆర్ సాయికృష్ణ తెలిపారు.

## మహిళలను రక్షించేందుకు మహిళా బ్లూ కోట్...
### -- పోలీస్ ఓపెన్ హౌజ్ లో... ఏసిపి

వీణవంక, ప్రభాత వార్త:

మహిళలకు ఆకతాయిల నుండి నుండి రక్షించేందుకు సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు మహిళా బ్లూ కోట్ ను ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ ఏసిపి వి. మాధవి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని వీణవంక పోలీస్ స్టేషన్ లో వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి, సిఐ కె. లక్ష్మినారాయణ పర్యవేక్షణలో కేరళ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఓపెన్ హౌజ్ పై ఏసిపి వాసంశెట్టి మాధవి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె ప్రమాదం జరిగిన స్థలములో నేరస్థులను గుర్తించేందుకు ఏర్పాటు చేసిన కంచె వివరించారు. దీంతో నేరస్థులను గుర్తించి సాక్షుల ఆధారంగా శిక్ష పడే విధానాన్ని, గుడ్, బ్యాడ్ టచ్ ల పై వివరించారు. ఆపదలో ఉన్నప్పుడు 100 డయల్ చేసే తీరు, దానితో వారు స్పందించే తీరు పై అవగాహన కల్పించారు. అంతే కాకుండా వంటింటి పనులు ఆడవారితో సమానంగానే మగ వారు చేయాల్సిన రోజులు ఆసన్నమైన వున్నారని, విద్యార్థులు చెడు వ్యసనాలు విడనాడి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలలో స్థిరపడి తల్లిదండ్రులను కీర్తిని చాటలని అన్నారు. దీనికి ముందు సిఐ, ఎస్ఐ లు ఓపెన్ హౌజ్ లో రివాల్వర్ పని తీరు, పోలీస్ స్టేషన్ ఫిర్యాదుల పై కేసు నమోదు, రికార్డుల నిర్వహణ పై వివరించారు. గంజాయి, మత్తు పదార్థాలను వినియోగించడం వలన జరిగే అనర్థాల పై వివరించారు. మత్తు పదార్థాల లాంటివి వినియోగిస్తే మాకు సమాచారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట రెడ్డి, కేరళ స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్ తో పోలీసులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

◆ ఎమ్మెల్యే విజయరమణరావు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:





మ్తండల కేంద్రంలో గురువారం రోజువ్యవసాయ మార్కెట్ లో డి.సి.ఏం.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజా రమణారావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు. 14 శాతం తేమతో 2400 రూపాయలు మొక్కజొన్నలకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు. మొక్కజొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంటకు మద్దతు ధర పట్టిక పోస్టర్ ను ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ డి ఎం ఓ శ్రీకాంత్ ప్రవీణ్ మార్కెట్ చైర్మన్లు మాజీ ఎంపీపీ గోపగాని సరయ్య గౌడ్, గజనవేన సదయ్య సింగిల్ విండో చైర్మన్లు చదువు రామచంద్రారెడ్డి మార్కెట్ డైరెక్టర్లు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి

### ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:



కార్మికులకు, వారి కుటుంబాలకు, రిటైర్డ్ ఉద్యోగులకు సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్‌ను కోరారు. గురువారం సిఎంఒను కలిసి సింగరేణిలో ఉన్న ఆసుపత్రుల్లో జరుగుతున్న పరిణామాలపై మాట్లాడారు. సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అవుతుందని, నిరక్ష్యంగా వ్యవహరిస్తే సంస్థ మనుగడకు ప్రమాదమన్నారు. సింగరేణి ఆసుపత్రుల్లో వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందక కార్మికులు, వారి కుటుంబాలు, రిటైర్డ్ ఉద్యోగులు అనేక అవస్థలు పడుతున్నారని, వెంటనే యాజమాన్యం అన్ని రకాల మెడిసిన్స్‌తోపాటు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల గోదావరిఖని, మణుగూరులో జరిగిన సంఘటనలకు కారక్కులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గత కొన్ని నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడం లేదని, చాలా మంది కార్మికులు తీవ్ర అనారోగ్యానికి గురవడం వల్ల వారు విధులు నిర్వహించక అనేక అవస్థలు పడుతున్నారని, వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసుపత్రుల్లో డాక్టర్లు దురుసుగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. ఉత్పత్తి దాహంతో కార్మికుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయొద్దని, వారు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్‌తోపాటు తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఎలిగేడు మండలంలోని ఎలిగేడు, నర్సాపూర్, లాలపల్లి, సుల్తాన్పూర్ గ్రామాలకు చెందిన పలువురు మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గురువారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి రాంరెడ్డి, న్యాథరీ పోచాలు, బద్దం తిరుపతి రెడ్డి, రాజేశం, వినోద్, బోయిని సత్యం, గోపు రాజిరెడ్డి, అమ్ముల శ్రీనివాస్, శాంతి రెడ్డి, కవ్వంపల్లి బాపయ్య, కవ్వంపల్లి నారాయణ, రవీందర్ రెడ్డి, రాంరెడ్డి, మీసరగొండ మల్లేశం, గుడుగుల రాజేశం, గోస్కి తిరుపతి, పంగ రవి, ఆంజనేయ రావు, క్రాంతి, గట్టయ్య తదితరులున్నారు.

## విశ్వభారతి విద్యార్థులకు ఓపెన్ హౌస్

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విశ్వభారతి స్కూల్ విద్యార్థులకు గురువారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, ఎస్ఐ 2 లచ్చన్న విద్యార్థులతో మాట్లాడారు. పోలీసు విధులు, చట్టాలు, పిటిషన్ మేనేజ్మెంట్, ఫింగర్ ప్రింట్స్‌పై వివరించారు. డయల్ 100 సేవలపై, పోలీసులు వినియోగించే ఆయుధాలు, వాటి పనితీరుపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విశ్వభారతి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## జాతీయ స్థాయి పోటీలకు
# గాయత్రి విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 18, 19 తేదీలలో కోరుట్లలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బేస్ బాల్ క్రీడల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఎ.లాస్య ప్రియ, ఎ.మహిమ, కే.తనీష్ జిల్లా తరపున రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి జాతీయస్థాయికి అర్హత సాధించారు. వీరు నవంబర్‌లో మహారాష్ట్రలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎ. రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్, బి.మంజుల తదితరులున్నారు.

## జనగామలో పంట పొలాలను పరిశీలించిన ఎడిఎ

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం మండలంలోని జనగాంలో గురువారం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (ఎడిఎ) జక్కుల కాంతారావు పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. రైతులు సుడి సుడి దోమ నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వరి పంటలో గింజ పాలు పోసుకునే దశలో ఉండటంతో, ఈ సమయంలో సుడి దోమల ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపారు. సుడి దోమల నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఎకరానికి బుప్రోఫిజిన్ 320 మిల్లీ లీటర్లు లేదా డైనోటెఫ్యూరాన్ 80 గ్రాములు లేదా పైమెట్రోజిన్ 120 గ్రాములు, 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే వరి పంటలపై కంకి నల్లి నియంత్రణకు స్పైరోమేసిఫెన్ మందు 150 మిల్లీలీటర్లు నీటితో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. రైతులు పంటలో ఈ సూచనలు పాటిస్తే పంట నష్టాన్ని నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.ప్రకాశ్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన సీఐ,ఎస్ఐ

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సన్మానార్థం కోవత్తుల ర్యాలీ లో ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి పాల్గొని ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరవలేనివని, వారి సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి పోలీస్ సిబ్బంది ప్రజా రక్షణలో అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరవీరుల స్మరణార్థం రెండు నిమిషాల పాటు మోనం పాటించారు. ర్యాలీలో ఎస్సై దీకొండ రమేష్, ఏఎస్ఐ కిషన్,పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు నాయకులు, గ్రామ ప్రజలు, ఆటో డ్రైవర్లు,యూత్ సభ్యులు, విద్యార్థులు పాల్గొని అమరవీరుల జ్ఞాపకార్థం నినాదాలతో గ్రామ వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ఎదురుచూపులు

**కేంద్రాల వద్ద నిండిపోయిన ధాన్యం నిలువలు**

**ఆలస్యం అయితే దళారుల పాలే!**

**మల్యాల, ప్రభాతవార్త** వానకాలం పంటలలో ప్రధానమైన వరి ధాన్యం దిగుబడులు ఈసారి అనూహ్యంగా పెరగడంతో గత 15 రోజుల నుండి రైతులు వరి కోతలు మొదలై నప్పటికీ,ధాన్యం కొనుగోలు కేంద్రాలు మాత్రం తెరు చుకోక పోవడంతో రైతులు ఆందోళన పడుతున్నారు, ప్రతిసారి ప్రభుత్వాలు రైతులు పండించిన చివరి ధాన్యం వరకు కొనుగోలు చేస్తామన్న నినాదం తప్ప ధాన్యం కొనుగోలు మొదలుకొని చివరి వరకు రైతులు అష్ట కష్టాలు ఎదుర్కొంటున్నారు, దీంతో గత్యంతరం లేక రైతులు తమ ధాన్యం విక్రయం బరువు తగ్గించుకోవడానికి ఎంతకైనా సరే నని మధ్య దళారులను ఆశ్రయిస్తున్నారు, ముందే వాతావరణ మార్పులతో ఎప్పుడు వర్షం కురుస్తుందో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక రైతులు తమ ధాన్యం ఎలా ఉంటుందోనని దిగులు చెందుతున్నారు, గత 15 రోజుల్లో అడపాదడపా అక్కడక్కడ వర్షాలు పడడంతో ఇప్పటికే కోతలు మొదలుపెట్టినా, పూర్తిచేసిన రైతులు కూడా ధాన్యం నిల్వలను ఎక్కడ రక్షణ కల్పించాలో నని దిగులు పడుతున్నారు, ప్రతి సీజన్లో ధాన్యం కొనుగోలను ప్రారంభించడం ఆలస్యంతో పాటు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు,



తేమ యంత్రాలు,రైస్ మిల్లుల అలాట్మెంట్, తదితర అంశాలపై జాప్యం కావడం వల్ల రైతులు కేంద్రాలకు దాన్యం తరలించినప్పటికీ తమ సమస్య మాత్రం సమస్యగానే మారిపోతుందని రైతులు వాపోతున్నారు, మల్యాల మండలంలో ఇప్పటివరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు, అయినప్పటికీ రైతులు మాత్రం కొనుగోలు కేంద్రాలపై ఆధారపడి తమ ధాన్యాలను వెంటనే కేంద్రాలకు పెద్ద ఎత్తున తరలిస్తున్నారు, దీంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పలుచోట్ల ఇంచు స్థలం ఖాళి లేకుండా పూర్తిగా ధాన్యం రాశులతోనే నిండిపోయాయి, దీనివల్ల రోజురోజుకి దాన్యం తరలించేందుకు రైతులు కేంద్రాలకు తరలి రావడంతో కేంద్రాలలో స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు,ఈ సీజన్లో దిగుబడులు కూడా అధిక మొత్తంలో రావడంతో ఇప్పటికే కేంద్రాలను ప్రారంభిస్తే వెంటనే ధాన్యం తరలింపు జరిగి నట్లయితే రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండేది,ఇదిలా ఉండగా ప్రతిసారి కొనుగోలు కేంద్రాల వద్ద ఎదుర్కొంటున్న సమస్యలు మామూలేనని గ్రహించిన కొందరు రైతులు గత్యంతరం లేక ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి ధాన్యాన్ని విక్రయిస్తున్నారు, రైతులు నష్టపోకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలతో పాటు వెనువెంటే కొనుగోలు జరిపి రైతులను ఆదుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి స్నత్య ను పలువురు రైతుల కోరుతున్నారు, ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలిఈ వానకాలం సీజన్ కు పండిన వరి ధాన్యం ను బలవంతపూర్ లోని కొనుగోలు కేంద్రంకు రైతులందరూ తరలిస్తున్నారని, ధాన్యం రాశులతో స్థలం నిండిపోవడం వల్ల కోతలు పూర్తయిన రైతులకు నిలువ చేసేందుకు జాగా లేకుండా మారిందని మాజీ ఎంపీటీసీ సంఘని రవి అన్నారు, వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతుల ఇబ్బందులను తొలగించాలని ఆయన కోరారు,

# అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**

**చొప్పదండిప్రభాత వార్త** అభివృద్ధి ప్రదాత చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజాపురం చందు అన్న ఈ మేరకు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి పట్టణంలోని నాలుగు కూడళ్ల సుందరీకరణ, మున్సిపల్ పార్కు నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులకు 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన చొప్పదండి శాసన సభ్యులు డా. మేడిపల్లి సత్యం చొప్పదండి పట్టణ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భుంరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,ఆత్మ



చైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్,నాయకులు వొల్లల కృషహరి ,మునిగల చందు,మునీగాల సుధాకర్, ముద్దసాని రంగన్న, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, తొడేటి డేవిడ్, మావురపు రాములు, కట్టెకోల లక్ష్మణ్, గుంటి స్వరూప, చిలుముల స్వప్న, గర్శకుర్తి సునీత, కళ్లెం రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్స్ పెరుమాండ్ల రవీందర్,ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మారం శ్రీనివాస్, గడమళ్ళ గంగారం, కుకట్ల రాజేష్, కొత్తూరు అజయ్, పెద్ది రాజేందర్, ఆకుల సురేష్, కొట్టే చంద్రయ్య, కొలపురి శ్రీకాంత్, నల్లాల అ ఖిల్ బోడిగే తిరుపతి, నూనె శేఖర్, బుస భీమయ్య, సోమిడి శ్రీనివాస్, ఆకుల సురేష్, దొంతి శ్రీధర్ రావు, పాలూరి ప్రసాద్, కల్లెపెల్లి అజయ్, తొడేటి విద్యాసాగర్, అజయ్, నాగరాజు, మహమ్మద్ రజాక్, మహమ్మద్ జహంగీర్, నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ పాటించకపోతే చర్యలు



**మల్యాల, ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెను ను పాటించని ఎడల సంబంధిత పాఠశాల హెచ్ఎంపై చర్యలు తీసుకోబడతాయని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము అన్నారు, గురువారం ఆయన మల్యాల మండలంలోని నూక పల్లి ఎంపీపీ ఎస్, తాటిపల్లి సమీపంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థు లకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలించారు, ఈ సంద ర్భంగా విద్యార్థులకు లైబ్రరీ పీరియడ్, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకొని ప్రశంసించారు, కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులను టెన్త్ లో అధిక మార్కులు సాధించి , ఉజ్వల భవిష్యత్తు తో పాటు తల్లిదండ్రుల ఆశయా లను నెరవేర్చాలని సూచించారు, కార్యక్రమంలో మండల విద్యాధి కారి జయసింహారావు, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ స్రవంతి పాల్గొన్నారు

# హ్యాండ్ బాల్ టోర్నమెంట్లో సత్తాచాటిన సరస్వతి స్టూడెంట్

**రామడుగు : ప్రభాతవార్త,**

ఎస్జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్-17 హ్యాండ్ బాల్ పోటీల్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి గంధం విక్కీ సత్తాచాటినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లిలో బుధవారం జరిగిన పోటీల్లో కరీంనగర్ జట్టు తరఫున ఆడి రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు. గురువారం స్కూల్లో జరిగిన కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, పీఈటీ సాయికృష్ణ విక్కీని అభినందించారు.



# చొప్పదండి వార్త



# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

**ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలి**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**గంగాధర,ప్రభాత వార్త :** గంగాదర మండలంలోని గ ర్శకుర్తి,హిమత్ నగర్, గట్టు బూత్కూర్, చిన్న ఆసంపల్లి, పెద్ద ఆచంపల్లి, తాడిచెర్రి, రంగారావుపల్లి, ఉప్పర మల్యాల, కురిక్యాల, మల్లాపూర్, వెంకంపల్లి, మధుర నగర్,గ్రామాలలో వ్యవసాయ సహకార సంఘం.ఐకెపి ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం రోజున ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... రైతులు కొనుగోలు కేంద్రాలను తీసుకువచ్చిన చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేయాలని కేంద్రాల వద్ద తాగునీరు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని రైతుల కోసం చాలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాలకు రైతుల వివరాలు నమోదు చేసుకొని తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిరుమలరావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,ఎమ్మార్వో అంబాటి రజిత, ఎంపీడీవో దమ్మని రామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, రమిడి రాజిరెడ్డి,సాగి అజయ్ రావు, బూర్గు గంగన్న, రాజగోపాల్ రెడ్డి,రోమాల రమేష్, పడితపల్లి కిషన్,చిప్ప చక్రపాణి,శ్రీనివాస్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# బాలుర వసతి గృహం సమీపంలో విద్యుత్ ప్రమాదం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లాలోని దరూర్ బాలుర వసతి గృహం సమీపంలో గురువారం రాత్రి విద్యుత్ ప్రమాదం జరుగగా హిమేష్ చంద్ర అనే 8వ తరగతి విద్యార్థికి స్వల్ప గాయాలు సాయంత్రం ఉతికి ఆరేసిన బట్టలు తెచ్చుకోవడానికి డాబా పైకి వెళ్లగా ఆ సమయంలో వసతి గృహం సమీపంలో ఉన్నటువంటి ట్రాన్స్ఫా ర్మర్ పేలి నిప్పు రవ్వలు విద్యార్థి పైన పడడం వల్ల స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే హాస్టల్ సిబ్బంది స్పందించి ఆసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స అందించిన సిబ్బంది. బాలునికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.





# న్యాయవాదిపై దాడికి నిరసనగా కోర్టు విధుల బహిష్కరణ

**-నిందితుల తరపున న్యాయవాదులు వకాలత్ వెయ్యొద్దు**

**-వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

సిరిసిల్ల కోర్టు సీనియర్ న్యాయవాది వరద మారుతి పై ఈ నెల 17 న జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు జూనియర్, సీనియర్ కోర్టు విధులు బహిష్కరించి, కోర్టు ప్రధాన ద్వారం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ న్యాయవాదిపై దాడికి పాల్పడిన నిందితుల తరపున న్యాయవాదులు కోర్టులో వకాలాత్ దాఖలు చేయొద్దని, నిందితులను కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గద్దం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్దన్, నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, రేగుల దేవేందర్, విద్యాసాగర్



రావు, పొత్తూరు అనిల్ కుమార్, పిట్టల మనోహర్, కమటం అంజయ్య, మాదాసు దేవయ్య, పర్లపెల్లి అంజయ్య, నక్క దివాకర్,నాగుల సంపత్ గౌడ్, గొంటి శంకర్, రేగుల రాజకుమార్, జెట్టి శేఖర్, భీమ మహేష్ బాబు, కనికరపు శ్రీనివాస్, వడ్లకొండ శ్రీకాంత్, యమ తిరుపతి, నేదురి అభిలాష్, గుడిపల్లి మహేష్, ఉల్లెందుల అనిల్, వెంకటేష్, మహిళా న్యాయవాదులు నాయిమా నాసారి, మమత, సుజాత తదితరులు పాల్గొన్నారు.




# ఇసుక ట్రాక్టర్ల అడ్డగింత

**-ఇసుక తరలింపుపై రైతుల ఆందోళన -కొండాపూర్‌లో ఉద్రిక్తత**

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:



భూగర్భ జలాలు అడుగంటి పోతున్న, పంట పొలాలకు నీరు అంద కుండా ఇసుక పర్మిషన్ ఇవ్వడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు ట్రాక్టర్లను అడ్డుకున్నారు.కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామ శివారు మూల వాగు నుండి రెవెన్యూ అధికారులు అనుమతి ఇవ్వడంతో ఆయా గ్రామాల నుంచి అధిక సంఖ్య లో ట్రాక్టర్ లు తరలి వచ్చాయి. దీంతో స్థానిక రైతులు,గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ట్రాక్టర్లను అడ్డుకుని ఆందోళన చేపట్టారు.ఇతర గ్రామాల నుండి ఇసుక ట్రాక్టర్లు అధిక సంఖ్యలో వచ్చి ఇసుకను తరలించడం వలన కొండాపూర్ గ్రామ భూగర్భ జలాలు, గ్రామానికి నీటి సరఫరా చేసే నల్లల బావి త్వరగా అడుగంటిపోతాయని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో భవిష్యత్తులో పంటలకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడతామని ఆవేదన చెందారు. తహసీల్దార్ కార్యాలయం జారీ చేసిన ఇసుక అనుమతులను కేవలం కొండాపూర్ గ్రామస్థులకు మాత్రమే పరిమితం చేసేలా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.ఇతర గ్రామాల వారికి అనుమతులు ఇవ్వడం ఆపివేసి, గ్రామ భూగర్భ జలాలను కాపాడాలని వారు కోరారు. ఇసుక తరలింపు జరుగుతున్న చోట ట్రాక్టర్లను అడ్డుకుని నిరసన తెలిపారు. పరిస్థితి అదుపులోకి రావడానికి రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులను నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

# దళారులకు ధాన్యం విక్రయించవద్దు

**-రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లకు రూ. 20 వేల కోట్లు వెచ్చిస్తున్నాం**

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో మొక్కజొన్న డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలుకేంద్రా న్ని ఏర్పాటు చేయగా, గురువారం ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లా డుతూ..ఈ ఖరీఫ్ సీజన్ లోరైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మొక్క జొన్న క్వింటాలకు 2400 మద్దతు ధర ఉందని,ఏ గ్రేడ్ ధాన్యానికి క్విం టాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తు న్నామని అన్నారు.సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని, ధాన్యం తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని ప్రభుత్వ విప్ అన్నారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.రైతులకు ఉపయోగపడే నాగారం చెరువు ప్రాజెక్ట్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిర్మించినట్లు తెలిపారు..ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం రూ. 20 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని వెల్లడించారు. నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేశామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గడ్డం స్వామి,తర్రె మనోహర్, తర్రె లింగం, గండి నారాయణ, పల్లి గంగాధర్, ఎర్రం గంగ నరసయ్య, కేసిరెడ్డి నర్సా రెడ్డి, ధర్నా మల్లేశం,గండి అశోక్, గుగ్గిళ్ల వెంకటేష్, ఆర్మూర్ నర్సయ్య, పిడుగు లచ్చిరెడ్డి, ఎర్రం రాజలింగం,దువ్వక గంగాధర్, కట్కూరి దాసు, దయ్యాల సునీల్, కర్ణవత్తుల బాపురావు తదితరులుపాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**-మార్కెట్ చైర్మన్ కచ్చ కాయల ఎల్లయ్య**

కోనరావుపేట ప్రభాతవార్త:

రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అని మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు కోనరావుపేట ఎగ్లాస్పూర్ శివం గలపల్లె నిజామాబాదు గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలనుప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరపునఅందిస్తున్నామనారు.కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని, పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని కొనుగోలు కేంద్రాలలో అన్ని



ఏర్పాట్లు చేస్తున్నారని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని అన్నారు ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో తాసిల్దార్ వరలక్ష్మి ప్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్ సింగిల్ విండో డైరెక్టర్లు రమేష్ రెడ్డి, గొట్టె మహేశ్వరి మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, మండలలింబయ్య నాయకులు రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఆయాలకు ప్రమాద బీమా కల్పించాలి

**-ఏఐటీసియూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు**

**-సుద్దాలలో మృతి పట్ల ఘన నివాళులు**

కోనరావుపేట రూరల్, ప్రభాత వార్త:



అంగన్వాడీ ఆయాలకు ప్రమాద బీమా తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీసియు జిల్లా ప్రధానకార్యదర్శి కదారి రాములు డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయాగా గత 26 సంవ త్సరాలుగా సేవ్వలందిస్తున్న దొబ్బ ల మరియమ్మ ప్రమాదంలో మరణం పట్ల చింతిస్తున్నా మన్నారు. అంగన్వాడీలకు గతం లోనే 26రోజుల సమ్మె సంద ర్భంగా 25లక్షల ప్రమాద భీమా వుండాలని, కనీసం వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినప్పటికి ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు.రిటైర్ మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు రూ.2 లక్షలు, ఆయాకు ఒక లక్ష, జీతంలో సగం వేతనం పెన్షన్ గా ఇవ్వాలన్నారు, రిటైర్ చేసినా కూడా బెనిఫిట్స్ అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మరణించిన మరియమ్మ కుటుం బాన్ని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని కోరారు. అనంతరం ఆమె భౌతిక కాయానికి ఘనంగా నివాళులు అర్పించారు.చొప్పరి. అంజలి, సావనపెల్లి. జ్యోతి, సుంకపాక. పుష్ప, మరియమ్మ, శోభ, గౌరీశ్వరి, మరి యా, సునీతా, చంద్రకళ, శ్యామల, విజయలక్ష్మి, దేవేంద్ర, పుష్ప, లక్ష్మి, శ్యామల తదితరలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన సుద్దాల నరేష్ 30సం. తండ్రి సుద్దాల పోచయ్య నరేష్ బతుకు దెరువు కోసం గత కొద్ది కాలంగా హైద రాబాదులోనే పనిచేసు కుంటూ జీవనోపాధి సాధి స్తున్నాడు. కాలికి దెబ్బ తగల డంతో 20 రోజులుగా బుగ్గారం ఇంటికిలోనే ఉంటున్నాడు అక్కర నిమిత్తమై ద్విచక్ర వాహనంపై జగిత్యాల వెళ్లి తిరిగి వస్తుండగా కల్లెడ ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.జగిత్యాల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన ఎస్సై రమేష్**

ఓదెల, ప్రభాతవార్త:



పొత్కపల్లి జడ్.పి.హెచ్.ఎస్ లో పోలీస్ అమరవీరుల సం స్మరణ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా మా దకద్రవ్యాల ముప్పు మాదక ద్రవ్యాల నివార ణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండ వచ్చు.అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు గురువారం నిర్వహిం చారు. అనంతరం ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణా లను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరవలేనివని, వారి సేవలను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కిషన్ కానిస్టేబుల్ రాజేందర్ తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన విధుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి

**-ఎస్టియు జిల్లా అధ్యక్షులు మేరుగు సతీష్**

మంథని రూరల్ ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యా బోధన పై పూర్తి స్థాయిలో దృష్టి నిలపాలి అంటే బోధనేతర అంశాల నుండి ఉపాధ్యాయులను దూరం చేసి మధ్యాహ్న భోజన పథకం విధుల నుండి ఉపాధ్యాయులను మినహాయింపు చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు మేరుగు సతీష్ ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రోపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం మంథని మండలంలో విస్తృతంగా సభ్యత్వ నమోదు చేయడం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు పలు సమస్యలు ప్రస్తావిస్తూ మధ్యాహ్న భోజన పథకం అమలు తమకు తలకు మించి భారం అవుతున్నదని, పథకం అమలులో క్షేత్ర స్థాయిలో అనేక సమస్యలు ఉండగా ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ సస్పెన్షన్లు చేయడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఈ సమస్య ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. పెండింగ్ బిల్లుల మంజూరుకు హామీ ఇచ్చిన ప్రభుత్వం త్వరగా వాటిని చెల్లించేలా చర్యలు చేపట్టాలని, అక్టోబర్ మాసంలో రెండవ డిఏ ప్రభుత్వాలు



ఇస్తాం అని ప్రకటన చేసి దాన్ని అమలు పరచాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సత్వరం హెల్త్ కార్డ్ ల పైన సరైన నిర్ణయం తీసుకొని అమలు పరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని మండల శాఖ ప్రధాన కార్యదర్శి ముల్కల్ల రాజశేఖర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి బోగె చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు కిన్నెర శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మడ్డి రాము తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కలువల సామెల్

మంథని ప్రభాతవార్త :



మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఎంఎంయూపీఎఫ్) అధ్యక్షులుగా కలువల సామెల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మంథని మండలం సిరిపురం గ్రామంలోని సెనగోగు ప్రార్థన మందిరంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాంపెల్లి దాస్, జాన్ పాల్ ల నేతృత్వంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ప్రధాన కార్యదర్శిగా సుంధిళ్ల అబ్రహం, ఉపాధ్యక్షులుగా ఆరుమల్ల ఎలీషా, సహాయ కార్యదర్శిగా అక్కపాక జోసెఫ్, కోశాధికారిగా మంథని మార్కు, కార్యనిర్వాహక సభ్యులుగా దూడ మహేష్, నిట్టూరి సత్కీర్తి, బడికెల సాత్విక్, కన్నూరి కృపావరం, వడ్ల దేవిడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలి

**డిజిఎం క్వాలిటీ**

రామగిరి ప్రభాతవార్త:

కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలని రామగుండం3 ఏరియా క్వాలిటీ విభాగాధిపతి బి.వి. సత్య నారాయణ అన్నారు.రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్, గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఆర్.జి3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల కళాకారుల మధ్య రీజినల్ స్థాయి సాంస్కృతిక (కల్చరల్) పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలను రామగుండం3 ఏరియా క్వాలిటీ విభాగాధిపతి బి.వి.సత్య నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం ప్రతి సంవత్సరం వివిధ కళలకు సంబంధించిన పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు



పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, డివై పిఎం వి.సునీల్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్వా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర నిర్వాహకులు, కళాకారులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి దేవి ప్రదర్శనకు ప్రత్యేక బస్సు

**-డిఎం శ్రావణ్ కుమార్**

మంథని ప్రభాతవార్త:



కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా నవంబర్ 5న తమిళనాడులోని అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు మంథని డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడిపించనున్నట్లు డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్ తెలిపారు. వచ్చేనెల 3న సాయంత్రం మంథని బస్టాండ్ నుంచి బయలుదేరి కరీంనగర్, హైదరాబాద్ మీదుగా కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం 4వ తేదీన రాత్రి అరుణాచలం చేరుకుం టుందన్నారు.5వ తేదీన సాయంత్రం అరుణాచలం నుండి బయలుదేరి 6వ తేదీన ఉదయం శ్రీ అలంపూర్ జోగులాంబ అమ్మవారి దర్శనం అనంతరం బయలుదేరి కరీంనగర్ మీదుగా మంథని చేరుకుంటుందన్నారు. చార్జి ఒక్కరికి ఫుల్ టికెట్ రూ.5040 హాఫ్ టికెట్ రూ.3790 ఉంటుందని తెలిపినారు. టికెట్ బుకింగ్ కొరకు మంథని డిపో నందు ఈ 9959225923 9948671514 నెంబర్లలో సంప్రదించవచ్చుని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నవంబర్ 2న గోదావరి తీరంలో మహా హారతి

మంథని ప్రభాతవార్త:



కార్తీక మాసం పురస్కరించుకొని నవంబర్ 2న మంథని గోదావరి తీరంలో మహా గంగా హారతి గోదావరి హారతి ఉత్సవ సమితి కో కన్వీనర్ శాతం వెంకటరమణ తెలిపారు. గురువారం మధ్యలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నవంబర్ 2ఆదివారం సాయంత్రం 6గంటలకు గౌతమేశ్వర స్వామి సన్నిధిలో గోదావరి హారతి ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా కార్తీకమాసంలో నిర్వహించే గోదావరి మహా హారతి కార్యక్రమం నవంబర్2వ తేదీన గురువారం సాయంత్రం 6 గంటలకుమంత్రపురి గోదావరి తీరాన నిర్వహించుటకు సమావేశంలో నిర్ణయించడం జరిగిందని లోక కళ్యాణార్థం నిర్వహించే ఈ మహత్తర కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై గోదావరి మాత ఆశీస్సులు పొందగలరని కోరారు. గత 14సంవత్సరాలు గా మంత్రపురి గోదావరి తీరాన వైభవంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ అయిన కోరారు. ఈ గోదావరి హారతి ఉత్సవ సమితి సభ్యులు,కొత్త శ్రీనివాస్ గుప్తా, మేడగోని రాజమౌళి గౌడ్, నాంపల్లి రమేష్, రావుల సతీష్, బత్తుల సత్యనారాయణ,నారామల్ల కృష్ణ, ఇసంపెల్లి కొమురయ్య, నరెడ్ల రాజేష్, గుడ్ల గురువేష్, కుమ్మరి మల్లేష్, బొద్దు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి

## రూ.1లక్ష 25వేల ఎల్ఓసి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల కేంద్రానికి చెందిన మండల లక్ష్మణ్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరి వైద్య చికిత్స కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో సిఎంఆర్ఎఫ్ నుంచి రూ.1లక్ష 25వేల ఎల్ఓసి మంజూరు అయ్యింది. మంత్రి శ్రీధర్‌బాబు ఆసుపత్రి సహాయకుడు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లక్ష్మణ్ కుటుంబానికి ఈ ఎల్ఓసి అందజేశాడు. వైద్య చికిత్స కోసం ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా లక్ష్మణ్, ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# 50 సార్లు రక్తదానం చేసిన క్రాంతిని సత్కరించిన పెద్దపల్లి డీసీపీ

మంథని ప్రభాతవార్త:

పోలీస్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో 50వ సారి రక్తదానం చేసిన పోతరవేని క్రాంతి కుమార్ ను పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ సత్కరించారు. గతంలో 49 సార్లు రక్తదానం తో పాటు 12 సార్లు ప్లేట్లెట్స్ దానం చేసిన క్రాంతి కుమార్ ను వారు అభినందించారు. అదే విధంగా ఇటీవల తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కూడా అభినందనలతో సర్టిఫికెట్ అందించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో మంథని సి.ఐ రాజు, ఎస్.ఐ రమేష్, ఎస్ ఐ 2 సాగర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి చైర్మన్ రాజగోపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని అధ్యక్షులు మేడగొని వెంకటేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# బ్యాంకు ఖాతాదారులు బీమా పథకాలను వినియోగించుకోవాలి

## యూనియన్ బ్యాంకు ఏజీఎం శ్రీలత

గొల్లపల్లి, ప్రభాతవార్త: బ్యాంకు ఖాతాదారులు కేంద్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజల కోసం ఏర్పాటుచేసిన పి ఎం ఎస్ బి వై, పి ఎం జె జె బి వై బీమా పథకాలు, అటల్ పెన్షన్ యోజన పథకాలను వినియోగించుకోవాలని యూనియన్ బ్యాంక్ ఏ జీఎం శ్రీలత పేర్కొన్నారు. లీడ్ బ్యాంకు మరియు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మహిళా సమాఖ్య భవనం లో ఏర్పాటుచేసిన భీమా సురక్ష పథకాలపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం శ్రీలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు బీమా పథకాలను పొందాలన్నారు. 436 రూపాయల తో సాధారణ బీమా పి ఎం జె జె బి వై,18 నుండి 50 వయస్సుల గల వారు ,20 రూపాయల తో ప్రమాద బీమా , పీఎం ఎస్బిఐ.18 నుండి 70 సంవత్సరాల వయసు వారు అర్హులని రెండు లక్షల వరకు బీమా పొందవచ్చని తెలిపారు. బీమా పొందిన వ్యక్తి మరణించినట్లయితే నామినీకి భీమా సొమ్ములు అందజేస్తారని తెలిపారు. 40 సంవత్సరాల లోపు వ్యక్తి అటల్ పెన్షన్ యోజనలో చేరినట్లయితే 60 సంవత్సరాల తర్వాత ప్రతినెల 1000 నుండి 5000 రూపాయల వరకు పెన్షన్ పొందవచ్చు అన్నారు.



ఖాతాదారులు తమ ఖాతాలకు రీకెవైసీ చేయించుకోవాలని సూచించారు. బ్యాంకు కు రాలేని వారు బ్యాంకు బీసీ పాయింట్ల నిర్వహకుల వద్ద ఇట్టి బీమా పథకాలను రీ కేవైసి పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు ఏ జి ఎం. శ్రీలత,ఎల్ డి ఎం రామ్ కుమార్,మేనేజర్ అవినాష్, ఎఫ్ ఎల్ సి మధుసూదన్, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ వెంకటేష్, రమేష్,సిసిలు గంగాధర్, మహేష్, శ్రీనివాస్ , మల్లేశం,బ్యాంకు బిసి పాయింట్ల నిర్వాహకులు బత్తుల శ్రీనివాస్, శంకరి రాజేశం,సుజాత, మున్నీబాయ్ మండల సమాఖ్య. ప్రతినిధులు గ్రామ సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకో

గొల్లపల్లి, ప్రభాతవార్త:



హరీష్ రావుకు ఊడిగం చేసే గాదరి కిషోర్ ఖబర్దార్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకులు గాదరి కిషోర్ దిష్టిబొమ్మను చావు డప్పుతో ఊరేగించిన అనంతరం గొల్లపల్లి ధర్మారం రహదారిపై గొల్లపల్లి మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ కుటుంబానికి కాపలాగా ఉంటూ దోపిడికి పాల్పడిన నీకు మంత్రి లక్ష్మణ్ కుమార్ ను విమర్శించే స్థాయి అర్హత లేదన్నారు. హరీష్ రావుకు ఊడిగం చేసుకుంటూ ఉండే నువ్వు లక్ష్మణ్ కుమార్ పై ప్రెస్ మీట్ పెట్టడం మానుకోవాలని లేదంటే దేహశుద్ధి చేస్తామని హెచ్చరించారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ కు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెవులమద్ది హనుమాండ్లు, చిర్రా గంగాధర్, చిర్ర దిలీప్, ములకల శ్రీనివాస్,చెవులమద్ది రమేష్ తడగొండ విజయ్, మారంపల్లి అర్జున్, తూర్పాటి అంజి, చెమలమద్ది విక్రం, తాండ్ర రాజయ్య, చెవులమద్ది వినోద్, మద్దూర్ నవీన్, బాలే తిరుపతి, బెక్కం గంగారం, సుద్దాల శేఖర్, లింగంపల్లి పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం

గొల్లపల్లి , ప్రభాతవార్త: గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఎంబిబిఎస్ మెడికల్ సీట్లు సాధించిన రాపల్లికి చెందిన ఎస్ మహేందర్, వెల్గటూర్ కి చందం రాజేష్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు శాలువాలతో సత్కరించారు. మహేందర్ నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించగా, రాజేష్ పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాలలో హైదరాబాదులో సీటు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఈ కళాశాలలో నాణ్యమైన విద్య అందించటం తో పాటు అధ్యాపకుల ప్రోత్సాహం బాగుందని విద్యార్థులకు సలహాలు ప్రేరణ కలిగిస్తూ ముందుకు నడిపిస్తారని పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలను సమకూరుస్తారన్నారు పట్టుదలతో అంకితభావంతో చదివితే సాధించలేనిది లేదని పేదరికం నుండి బయట పడాలంటే, ఎక్కడ ప్రైవేట్ కళాశాలకు వెళ్లకుండా సీట్లు సాధించామని విద్యార్థులు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య



మాట్లాడుతూ ఇది మా కళాశాలకు గర్వకారణమని , వీరిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు అంకితభావంతో చదివి వీరిలాగా విజయం సాధించాలని ఆకాంక్షించారు. తాము బోధించిన విద్యార్థులు మెడికల్ కళాశాలలో సీట్లు సాధించడం చాలా సంతోషంగా ఉందని భౌతిక శాస్త్ర అధ్యాపకులు తిరుపతి మరియు రసాయన శాస్త్ర అధ్యాపకులు బాలరాజు విద్యార్థులను అభినందించారు.

## ఇన్ సర్వీస్ టీచర్ల ను టెట్ మినహాయించాలి

### -పిఆర్టియు టిఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు ఆనందరావు

పెగడపల్లి, ప్రభాతవార్త:



విద్య హక్కు చట్టంలోని సెక్షన్ 23 (2) ను సవరించి ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పిఆర్టియు టి ఎస్ జగిత్యాల్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. గురువారం పెగడపెల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బతికేపల్లిలో ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అల్లాడి భారతి సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ఈ సమావేశంలో జిల్లా నాయకులు మాట్లాడుతూ విద్య హక్కు చట్టం అమలు కాకముందు 2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం విద్య హక్కు చట్టాన్ని సవరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా భారతి సేవలను కొనియాడి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సులోచన, పెగడపెల్లి ప్రధానో పాధ్యాయులు లలిత, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నాగరాణి, పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు ఎ లుగు మునీందర్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, పంచాయతి రాజ్ ఉపాధ్యాయ మాస పత్రిక సంపాదక వర్గ సభ్యులు అబ్దుల్ జమీల్, రమేష్ ,నరేష్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సుధా ప్రథమ చికిత్స సేవా సెంటర్‌లో గురువారం ఫస్ట్ ఎయిడ్ ఓం నర్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాన సాఫల్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో హైదరాబాద్ హాస్పిటల్ పేట్టి నైన్ డాక్టర్ నేహా సంతాన ఆరోగ్య పరీక్షలు చేసినారు. 30 మంది పేషెంట్లను పరిశీలించగా పదిమందికి సమస్యలు ఉన్నా యని వారిని వివిధ డాక్టర్ల దగ్గరికి పరీక్ష నిమిత్తం పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షులు సిరిమల్లె మల్లేశం, సభ్యులు కృష్ణ, సతీష్, వేణుగోపాల్, కట్ల మల్లేశం, ఐలయ్య, ల్యాబ్ టెక్నీషియన్ మనోజ్ తదితరులు సేవలందించారు.

# మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ దిష్టిబొమ్మను దహనం

పెగడపల్లి, ప్రభాతవార్త: బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు గురువారం దహనం చేశారు. టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు గాదరి కిషోర్ దిష్టిబొమ్మ ను శవయాత్ర చేపట్టి దహనం చేశారు ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, మాజీ ఏఎంసి చైర్మన్ ఓరుగల శ్రీనివాస్,



నంచర్ల పిఏసిఎస్ మాజీ చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మి నారాయణ ,మాజీ ఎంపిటిసి కడారి తిరు పతి, నంచర్ల మాజీ సర్పంచ్ గోలి మహేందర్‌రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు తడగొండ తిరుపతి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు చెట్ల కిషన్, శ్రీరాం అం జయ్య, మాజీ సర్పంచ్ రవినాయక్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తడ గొండ రాజు, నాయకులు బొడ్డు రమేష్, దీకొండ మహేందర్, నాంపెల్లి, సుంకే దుర్గా ప్రసాద్, బొమ్మేన దయాకర్, బాలే అంజయ్య మొదుంపెల్లి అంజయ్య పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి వెంట చెట్ల తొలగింపు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారి పక్కన గల గొల్లపల్లి మండల కేంద్రంలోనీ చెట్లను ఆర్అండ్‌బి అధికారులతో సహకారంతో ఎస్సై ఏం కృష్ణసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు పక్కన ఏపుగా పెరిగిన చెట్ల వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని చెట్ల కొమ్మలు రోడ్డుపైకి రావడంతో వచ్చే పోయే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున చెట్ల కొమ్మలు,చెట్లను తొలగించినట్లు తెలిపారు. వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి సిబ్బంది నరేందర్, కానిస్టేబుల్ తిరుపతి పాల్గొన్నారు

## ఆలయ పునర్నిర్మాణం పనులకు ప్రత్యేక పూజలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామ శివారులో శ్రీశ్రీశ్రీ చల్ల మల్లన్న స్వామి ఆలయ పునర్నిర్మాణంలో పనులకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిచారు. గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఠాకూర్ అయోధ్య సింగ్ ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆలయ పునర్నిర్మాణం ఎటువంటి ఆటంకం లేకుండా జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అయోధ్యసింగ్‌ను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల కాంగ్రెస్ నాయకులు బానోతు తిరుపతి నాయక్, గీట్ల శంకర్ రెడ్డి, మడ్డి తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ మేరుగు పోశం తదితరులున్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

❖జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

రామడుగు ప్రభాతవార్త:



రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం రామడుగు మండలం వెదిర రైతు వేదిక ప్రాంగణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ టీ సెర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వం వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకం రూ.2389, సాధారణ రకం ధాన్యానికి రూ.2369 అందిస్తుందని.. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్న రకాలకు అదనంగా క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తుందని పేర్కొన్నారు. రైతులు తమ పంటను తక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, గన్ని సంచులు తదితర వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. సన్న రకం వడ్లు పండించే రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 500 ను బోనస్‌గా ఇస్తుందన్నారు.రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటాం

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటమని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. వేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామంలో ఫ్యాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ లో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 240 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని, తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని విప్ తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడం కోసం ఇందిర మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు.. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో సుమారు 600 కోట్లు పై చిలుకు బ్యాంక్ లింకేజ్ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.. రాష్ట్రంలో మొదటి విడతలో మహిళా సమైక్య సంఘాలకు బస్సు మంజూరు చేస్తే వేములవాడ రూరల్ మండల మహిళా సమైక్య కు 30 లక్షలతో బస్సు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..మహిళలు ముందుకు వస్తే రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తాం అన్నారు..

# సర్కార్ దవాఖానలో నిర్లక్ష్యం తాండవిస్తుంది

■విధులకు ఇష్టారాజ్యంగా సిబ్బంది నిర్లక్ష్యం

■పదిన్నర అయినా మెడికల్ ఆఫీసర్ జాడేది

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ తో సహ సిబ్బంది నిర్లక్ష్యం గురువారం రోజున కళ్ళకు కట్టినట్లు కనిపించింది. ప్రతి రోజు ఉదయం 9నుండి సాయంత్రం 4వరకు డ్యూటీ లో ఉండాల్సిన మెడికల్ ఆఫీసర్, సిబ్బంది ఇష్టా రాజ్యంగా సమయ పాలన పాటించకుండా హాస్పిటల్ కు వచ్చే పేద ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తు, ఇష్టం వచ్చిన సమయంలో వస్తున్నారు, పోతున్నారు. గురువారం రోజు అదే జరిగింది 9నుండి 10:30 గంటల వరకు మెడికల్ ఆఫీసర్ లేరు, సూపర్వైజర్ లేరు, ఫార్మసిస్ట్ లేరు, ల్యాబ్ టెక్నీషియన్ లేరు, హెల్త్ అసిస్టెంట్ లేరు, ఆఫీస్ ఇతర సిబ్బంది లేకపోగా కేవలం ఇద్దరు స్టాఫ్ నర్సులు మాత్రమే డ్యూటీ లో ఉండి సర్వీస్ అందించారు. ముదిమాణిక్యం నుండి కోతి కరిచిందని ఒక వృద్ధురాలు, సుందరగిరి నుండి స్కూల్ కు వెళ్లే బాలిక కుక్క కరిచిందని, లంబాడిపల్లి నుండి వృద్ధుడు, గాగిరెడ్డిపల్లి నుండి ఒకరు, చిగురుమామిడి కి చెందిన ఒకరు, రేకొండ నుండి ఇద్దరు భార్య భర్తలు చికిత్స నిమిత్తం వచ్చి మెడికల్ ఆఫీసర్ కోసం చాలా సేపు ఎదురు చూశారు. నిత్యం ఇదే తంతు నడుస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభాత వార్త టైమ్స్ అండ్ డేట్ కెమెరా ద్వారా కుర్చీలు ఖాళీగా ఉన్న దృశ్యాలను క్లిక్ అనిపించడం జరిగింది. మెడికల్ ఆఫీసర్ తో తోటి ఉద్యోగులు, సిబ్బంది నిర్లక్ష్యం తో వ్యవహరిస్తున్న తీరుతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరుపై మండల అధికారుల పర్యవేక్షణ లేదు, జిల్లా అధికారుల పర్యవేక్షణ అంత కన్నా లేకపోవడం దౌర్భాగ్యం. ఇక స్పెషల్ ఆఫీసర్ల పాలన గురించి చెప్ప వల్సిన అవసరమే లేదు. ఎందుకంటే మండల కేంద్రం లో ఉన్న స్పెషల్ ఆఫీసర్ వారి శాఖా పర పనులు చూసుకునే సరికే సమయం సరిపోతుంది ఇక పర్యవేక్షణకు సమయం ఏది. పేద ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుతున్న చిగురు మామిడి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్లక్ష్యంగా విధులకు ఎగనామం పెడుతున్న ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలనీ లేదంటే శాఖా పర చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రతి ఉద్యోగి ఉదయం 9నుండి సాయంత్రం 4గంటల వరకు డ్యూటీ చేసే విధంగా, సమయ పాలన పాటించే విధంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లేదా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని మండలం లోని పదిహేడు గ్రామాల ప్రజలు ప్రభాతవార్త ద్వారా కోరుతున్నారు.



# రాజన్నను దర్శించుకున్న ఇన్‌ఛార్జి కలెక్టర్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ గురువారం దర్శించుకున్నారు. ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆలయాన్ని దర్శించుకునేందుకు రాగా ఆలయ అర్చకులు స్వస్తి వాచకంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ దంపతులు రాజన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి అర్చకులు ఆశీర్వచనం అందించారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ దంపతులకు ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి, అమ్మవారి శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఆలయ అధికారులు, తదితరులున్నారు.

## జిల్లాను అన్ని రంగాల్లో

# ప్రథమ స్థానంలో నిలపాలి

◆జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్

◆వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 23, ప్రభాతవార్త:



ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు విజయవంతంగా అమలు చేస్తూ.. జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేలా పని చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అన్ని శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెసిడెన్షియల్, అన్ని విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరుకావాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో డిఎంఅండ్‌హెచ్ఓ తనిఖీలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ గురువారం తనిఖీలు నిర్వహించారు. రేడియాలజీ విభాగం, గైనిక్ విభాగంలో గల స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. రేడియాలజీ విభాగంలో గల రేడియోలజిస్ట్ డాక్టర్ సమత స్కానింగ్ రికార్డ్స్, ఫామ్ ఎఫ్ రిపోర్టులను, స్కానింగ్ మెషిన్ మేక్, మోడల్, క్రమ సంఖ్య తదితర వివరాలు చూపించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీకి స్కానింగ్ చేసినపుడు తప్పకుండా ఫామ్ ఎఫ్ నింపాలని, గర్భంలోని పిండం, శిశువు లింగ సమాచారం అంటే ఆడ, మగ అనే వివరాలు అడగమని డిక్లరేషన్ తీసుకోవాలని అన్నారు. స్కానింగ్ పొందిన వారి వివరాలు వెబ్ సైట్‌లో నమోదు చేయాలని అన్నారు. ఫారం ఎఫ్‌లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రతి నెల 5వ తేదీ లోపు అందజేయాలని అన్నారు. లింగ నిర్ధారణ చేసిన, చేయమని అడిగిన, ప్రోత్సహించిన వారికి చట్ట ప్రకారం 3 సంవత్సరాల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా కోర్టు ద్వారా విధించబడుతుందన్నారు. తదనంతరం శారద నగర్‌లోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీని సందర్శించారు. నర్సింగ్ విద్యార్థులకు అందుతున్న అకాడమిక్ వివరాలు, హాస్టల్, తదితర వివరాలు కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రసూన, సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. అలాగే నర్సింగ్ విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా విధానం, సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉత్తమ నర్సింగ్ సేవలు అందించాలన్నారు.

## వరిదాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో రేణికుంట నుస్తూలా పూర్,పొలంపల్లి గ్రామాలలోని గ్రామసంఘ ఐ కే పి) ఆధ్వర్యం లో



నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మానకొండూర్ నియోజకవర్గం శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించడం జరిగినది .ఈ కార్యక్రమములో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, యం పిడిఓ రాజీవ్ మల్హోత్రా, ఏపీ ఎం, వాణిశ్రీ మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి అధికారులు మహిళా సంఘ సభ్యులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ నాయకుడు రాజేందర్ రావు

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

పేదల సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నది దమ్మున్న కాంగ్రెస్ ప్రభుత్వమేననీ, ఇందిరమ్మ ఇండ్లకు కేరాఫ్ కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది ఒక కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ పాలకులు 10 ఏళ్ల కాలం



పాటు అధికారంలో ఉన్నా ఒక్క ఇంటి నిర్మించలేకపోయారనీ, పేదల ఓట్లను దండుకొని వారిని మోసం చేశారని మండిపడ్డారు. గురువారం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీ రోడ్డులోని కార్ఖానాగడ్డలో కాసారపు వనిత, ప్రవీణ్ దంపతుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు వెలిచాల రాజేందర్ రావు తన చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ పదేళ్ల కాలం నుంచి పేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారనీ తెలిపారుఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు అందించడం గొప్ప నిర్ణయం అన్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు కరీంనగర్ రూరల్ మండలం, కొత్తపల్లి మండలంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని రాజేందర్రావు పేర్కొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపరచాలి..

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్..**

**రాష్ట్ర రాజ్ భవన్ ను ముట్టడించిన బీసీ నేతలు..**

*మానకొండూర్ ,ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలుపరచాలని, నిరసిస్తూ రాష్ట్ర రాజభవన్ ముట్టడి కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో తరలి వెల్లి



ముట్టడించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజభవన్ ను బీసీ నేతలు ముట్టడించి ,నిరసన వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపరచాలని గవర్నర్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తా మని నరేందర్ గౌడ్ ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి, యువజన సమితి అధ్యక్షులు పెంట అజయ్, కరీంనగర్ ఇన్చార్జ్ కాలువ మధుబాబు, మానకొండూరు మండల అధ్యక్షుడు ముక్కెర సతీష్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నూతన విద్యార్థులకు ఏబీవీపీ స్వాగతం

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 23 ప్రభాతవార్త :*

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీశాఖ ఆధ్వర్యంలో సీపీజిఇటి- 2025 నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ హెల్ప్ డెస్క్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొందిన విద్యార్థులందరికీ వారి యొక్క అడ్మిషన్ ప్రక్రియలో సహకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు పాల్గొన్నారు. అదేవిధంగా కాకతీయ విశ్వవిద్యాలయ అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ, కార్యదర్శి మేకల జ్ఞానేశ్వర్, సీనియర్ నాయకులు ఆగపాటి రాజకుమార్, చెట్ల సతీష్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ అడ్వెంచర్ శిబిరానికి కేయూ వాలంటీర్ల ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 23 ప్రభాతవార్త :*

ఎన్ఎస్ఎస్ అడ్వెంచర్ శిబిరానికి వాలంటీర్ల ఎంపిక నవంబర్ 18 నుండి 27వరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ధర్మశాలలో నిర్వహించే జాతీయ అడ్వెంచర్ క్యాంపు కు వాలంటీర్ల ఎంపిక కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎంపిక కార్యక్రమానికి విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలకు చెందిన 150 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఎంపికలో భాగంగా శరీర ధృఢత్వం పరీక్షలు, రెండు కిలోమీటర్ల రన్నింగ్ తో పాటు హిందీ, ఇంగ్లీష్లో భాష పరిజ్ఞానం పరిశీలించి ఎంపిక చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి కేయూ నుంచి ఐదుగురు అమ్మాయిలు, ఐదుగురు అబ్బాయిలను ఎంపిక చేసినట్లు తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..

### - వీసీ చాంబర్లో ఎస్ఎఫ్ఐ ధర్నా

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 23 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలను పట్టించుకోని యూనివర్సిటీ హాస్టల్స్ డైరెక్టర్ రాజ్ కుమార్ ని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు, గురువారం రోజున ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలోని పరిపాలన భవనంలో వీసీ చాంబర్ లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ హాస్టల్స్ డైరెక్టర్ రాజ్ కుమార్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు సమస్యల మీద నిలదీస్తే వారి యొక్క డిపార్ట్మెంట్ ఏమిటని విద్యార్థులను బెదిరిస్తూ వారి ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. దసరా పండుగ పేరు మీద ఐదు రోజులు సెలవులు ప్రకటించి యూనివర్సిటీ హాస్టల్స్కు నెలరోజుల దాకా సెలవులు పొడగించి విద్యార్థుల ను చదువు కోకుండా చేస్తున్నారన్నారు. గ్రూప్స్కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్ బిరెడ్డి జశ్వంత్ మాట్లాడుతూ యూనివర్సిటీలోని న్యూ పిజి బాయ్స్ హాస్టల్స్ అలాగే జగ్జీవన్ హాస్టల్స్లో విద్యార్థులకు సరైన మౌళిక సదుపాయలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం మరుగుదొడ్లు కూడా క్లీన్ చేసేవారు యూనివర్సిటీలో లేరన్నారు సమస్యలపైన అడుగుతే విద్యార్థి సంఘాల పైన తప్పుడు ఆరోపణలు హాస్టల్ డైరెక్టర్ రాజ్ కుమార్ చేస్తున్నారన్నారు జగ్జీవన్ హాస్టల్లో గత నెల రోజుల నుండి వాటర్ రావడం లేదన్నారు విద్యార్థులు ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నారన్నారు. న్యూ పిజి బాయ్స్ హాస్టల్ కు ఇద్దరు జెడిలు ఉన్న ఏం లాభం లేదన్నారు హాస్టల్లో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు న్యూ పీజీ బాయ్స్ హాస్టల్ దగ్గర కొత్తగా ఏర్పాటైన మెస్ ఓపెన్ చేయాలని చెప్పినా కూడా పట్టించుకోవడం లేదన్నారు కొంతమంది యూనివర్సిటీలో కులం పేరుతోటి చెలమణి అవుతున్నారన్నారు విద్యార్థి సంఘాలను కించపరుస్తూ విద్యార్థుల పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ యూనివర్సిటీ అధికారులు రాజ్యమేలుతున్నారు అన్నారు బాయ్స్ కామన్మిస్ అలాగే గర్ల్స్మెస్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు. గత వారం రోజుల నుండి మెను పాటించకుండా వారికి ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. కనీసం మెస్సులో విద్యార్థులు భోజనం తిందామంటే ప్లేట్స్ కూడా లేవు అన్నారు ఈ సమస్యలపై గతంలో హాస్టల్ డైరెక్టర్ కి చెప్పిన కూడా పట్టించుకోవడం లేదన్నారు గత ఐదురోజుల క్రితం న్యూ పీజీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు తెలియకుండా 150 రూముల తాళం బుర్ర లను ఐరన్ మిషన్తో కోసి వేశారన్నారు. హాస్టల్లో శానిటైజేషన్ లేదు, మరమ్మత్తులు లేవు. వర్షం పడుతున్న సమయంలో వర్షం నీరు అనేది రూమ్లోకి రావడం జరుగుతుందన్నారు. అలా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఓల్డ్ ఫార్మసీ హాస్టల్లో పైనుంచి పెచ్చులూడి పడడం వర్షపు నీరు రావడం అనేక సమస్యలు ఉన్నాయి. విద్యార్థులు ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక భయాందోళన పడుతున్నటువంటి పరిస్థితి ఉంది. అన్నారు అనేకసార్లు మరమ్మతులు చేస్తామని చెప్పి నిధులు పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతుంది. గతంలో తప్పుడు లెక్కలు, అధిక బిల్లులు వేయడం జరిగింది. అయినా ఎటువంటి అభివృద్ధి లేదు. దీనికి ప్రధానమైన కారణం హాస్టల్ డైరెక్టర్, న్యూ పీజీ బాయ్స్ హాస్టల్ జాయింట్ డైరెక్టర్లు వారిపైన ఎంక్వైరీ కమిటీ వేయాల్సిందిగా విద్యార్థి సంఘాలుగా విద్యార్థులు గా కోరుతున్నా మన్నారు. అనంతరం విసితో పలు సమస్యలు మాట్లాడి విద్యార్థుల సమస్యలను పట్టించుకోని హాస్టల్ డైరెక్టర్ జేడీలను సస్పెండ్ చేయాలన్నారు విసి విచారణ జరిపి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సందర్భంగా వారు తెలిపారు కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు రణదీప్ రాహుల్ సూరజ్ నాగరాజ్ రాజేష్ సునీల్ పవన్ అనుపు తదితరులు పాల్గొన్నారు.




## ఓపెన్ హౌస్ లో పాల్గొన్న కేంబ్రిడ్జ్ స్కూల్ విద్యార్థులు

*మానకొండూర్, ప్రభాతవార్త:*

పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ పని తీరుపై, విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించారు. డాగ్ స్క్వాడ్ , ఆయుధాలు , అల్లర్లకు నియంత్రణకు వినియోగించే స్మోక్ గన్, సెల్ఫ్ బాంబు, నిర్వీర్య విభాగం యొక్క పని విధానాన్ని వివరించారు. సైబర్ నేరాల వారిని పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నేరం జరిగినట్లయితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసే విధానాలను తెలిపే స్టా లను విద్యార్థులు ఆసక్తిగా సందర్శించారు. పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం ను కలవడం ఆనందంగా ఉందని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంబ్రిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ దుంపటి అంజలి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పిజి కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాసివ్ క్లీనింగ్ ప్రోగ్రాం

గోదావరిఖని, ప్రభాతవార్త:




గోదావరిఖని శాతావాహన యూనివర్సిటీ పిజి కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్టాండ్ ప్రాంగణంలో మాసివ్ క్లీనింగ్ ప్రోగ్రాంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని బస్టాండ్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో వాలంటీర్లు చెత్తను సేకరించారు. సేకరించిన చెత్తను రామగుండం కార్పొరేషన్‌లో అప్పగించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ స్టేట్ యూత్ ఆఫీసర్ సైదా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఐనుగాల మనోహర్, బస్ డిపో మేనేజర్ నాగభూషణం, నగర డిప్యూటీ కమిషనర్ ఎన్.వెంకటస్వామి మాట్లాడారు. మాసివ్ క్లీనింగ్ ప్రోగ్రాం !!ఆవశ్యకతను వివరించారు. ప్రజలు బహిరంగ ప్రదేశాలని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. !!ప్లాస్టిక్ ని బహిరంగ ప్రదేశాలలో పడేయడం వల్ల వచ్చేటువంటి అనర్థాలను వివరించారు. ప్రజలు తాము వాడిన ప్లాస్టిక్‌ని బహిరంగ ప్రదేశాలలో పార వేయకుండా డస్ట్ బిన్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ౧జె కిషన్ సింగ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వై.ప్రసాద్ డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ సాంబశివుడు, డాక్టర్ నరేష్, దామర కొండ శంకర్ తదితరులున్నారు.

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి బాయ్స్ జడ్పిహెచ్ఎస్‌లో విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, దాని నియంత్రణలో పోలీస్ పాత్ర అంశంపై ఈ పోటీలను చేపట్టారు. డ్రగ్స్ మహమ్మారికి విద్యార్థులను దూరంగా ఉంచాలనే దృక్పథంతో ఈ పోటీలను చేపట్టినట్లు ఎస్ఐ 2 నరేష్ తెలిపారు. పోటీలను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు.

### బాలుర వసతి గృహం సమీపంలో విద్యుత్ ప్రమాదం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని దరూర్ బాలుర వసతి గృహం సమీపంలో గురువారం రాత్రి విద్యుత్ ప్రమాదం జరుగగా హిమేష్ చంద్ర అనే 8వ తరగతి విద్యార్థికి స్వల్ప గాయాలు సాయంత్రం ఉతికి ఆరేసిన బట్టలు తెచ్చుకోవడానికి డాబా పైకి వెళ్లగా ఆ సమయంలో వసతి గృహం సమీపంలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ పేలి నిప్పు రవ్వలు విద్యార్థి పైన పడడం వల్ల స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే హాస్టల్ సిబ్బంది స్పందించి ఆసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స అందించిన సిబ్బంది. బాలునికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

## పెళ్లి పత్రికలు ఇచ్చివస్తుండగా రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని నందగిరి గ్రామ శివారులో ఎస్సారెస్పీ కెనాల్ దగ్గర రైతు వేదిక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందగా మరొకరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల మండలం సోమనపల్లికి చెందిన చెట్ల వంశి, ఉప్పర రంజిత్ మోటార్ సైకిల్ పై ఐతుపల్లి గ్రామానికి వెళ్లి పెండ్లి పత్రికలు ఇచ్చి గురువారం రాత్రి తిరిగి వస్తుండగా వారికి గుర్తు తెలియని వాహనం ఢీకొనగా వంశి అక్కడికక్కడే మృతి చెందాడు. రంజిత్ కు తీవ్ర గాయాలయ్యాయి.

## నాణ్యమైన ధాన్యాన్ని సెంటర్ కు తేవాలి

-అదనపు కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




నాణ్యమైన ధ్యానాన్ని సెంటర్లకు తేవాలని అదనపు కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారుజగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో గురువారం రోజున అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అధ్యక్షతన వరి కోత యంత్రాల యజమానులు, డ్రైవర్లు, సంబంధిత సిబ్బంది, వ్యవసాయ అధికారులు ఏడిఏలతో అవగాహన సమావేశం నిర్వహించారు జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ జిల్లా రవాణా అధికారి ఎం. శ్రీనివాస్ పాల్గొని రైతులకు,హార్వెస్టర్ యజమానులకు ముఖ్య సూచనలు అందించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. లత మాట్లాడుతూ వరి కోత సమయంలో నాణ్యమైన ధాన్యం సేకరణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, హార్వెస్టర్ యంత్రాలను సక్రమంగా నిర్వహించి నాణ్యత ప్రమాణాలను పాటించాలని హార్వెస్టర్ యజమానులు రైతుల వద్దకు సమయానికి చేరి సహకరించాలని, యంత్రాల అద్దె రేట్లు పారదర్శకంగా ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, హార్వెస్టర్ యజమానులు, డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రక్తదానం చేయటానికి యువత ముందు ఉండాలి

పెద్దపల్లి డీసీపీ కరుణాకర్

మంథని ప్రభాతవార్త:

రక్తదానం చేసినవారు ప్రాణదాతలుగా నిలుస్తారని యువత రక్తదానం చేయడానికి ముందు ఉండాలని పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మంథని పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా యువకుల నుండి భారీ స్పందన లభించింది.ఈ రక్తదాన శిబిరాన్ని పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తో కలిసి ప్రారంభించారు. . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వారికి దాతలు స్వచ్ఛందంగా ఇచ్చిన రక్తం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ప్రసవ సమయంలో తీవ్ర రక్తస్రావం జరిగి మహిళలు చనిపోతున్నారని, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోల్పోయి సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. మానవ సేవలో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశామన్నారు. 1959వ సంవత్సరంలో సియాచిన్ ప్రాంతంలో అమరులైన సైనికుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా డ్యూటీలో అమరులైన పోలీస్ అమరవీరులను వారి త్యాగాలను గుర్తించి వారి జ్ఞాపకార్థం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో సమాజహితము కొరకు మనం ఏ విధంగా ప్రవర్తిస్తున్నాం మన బాధ్యత ఏంటి అనేది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారుఏ ప్రాంతం అయితే శాంతి సామరస్యంగా ఉంటుందో అక్కడే అభివృద్ధి జరుగుతుందని, హింసాహిత, ఫ్యాక్షన్ ప్రాంతంలో అభివృద్ధి జరిగిందని ఆ ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలుగా ఉంటాయని గుర్తించాలన్నారు. మన ప్రాంతాన్ని శాంతియుతంగా ఉండే విధంగా అందరూ సహకరించాలని కోరారు.మెగా రక్తదాన శిబిరంలో మంథని సీఐ బి.రాజు ఎస్సై 2 సాగర్, ముత్తారం ఎస్సై రవి కుమార్, ఏఎస్సైలు సుదర్శన్, మల్లయ్య, కానిస్టేబుళ్లు దుబాసి రమేష్, రత్నం సురేందర్, అనిల్, రైటర్ నర్సయ్య, హెచ్ జీ మురళి లతో పాటు స్థానికులు దాదాపు 150 మందికి పైగా దాతలు, పోలీస్ సిబ్బంది ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తం దానం చేయగా వారిని పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, మంథని సిఐ రాజు, ఎస్.ఐ రమేష్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి చైర్మన్ రాజగోపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని అధ్యక్షులు మేడగొని వెంకటేష్ లు అభినందించి రక్తదాన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.



## గ్యాదరి కిషోర్ తక్షణమే సంక్షేమ మంత్రి లక్ష్మణ్ కుమార్ కు క్షమాపణ చెప్పాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

గాదరి కిషోర్ తక్షణమే ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష



్మణ్ కుమార్ కు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్, జగిత్యాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించినారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఆర్పీ, జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కె.సి.ఆర్. కుటుంబం సంక నాకుతూ దోపిడీకి పాల్పడిన నీకు మంత్రి లక్ష్మణ్ కుమార్ ను విమర్శలు చేసే అర్హత లేదని విమర్శించారు. వ్యక్తిగత విమర్శలు మానుకొని వేణు వెంటనే మంత్రి లక్ష్మణ్ కుమార్ కు క్షమాపణ చెప్పాలని లేదంటే నిన్ను సొంత నియోజకవర్గంలో పాటు తెలంగాణలో ఎక్కడ తిరిగిన మేము అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టు పెల్లి లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్ మాదిగ, జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారపూ దివాకర్ మాదిగ, ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి చిర్ర లక్ష్మణ్ మాదిగ, ధర్మపురి మండల అధ్యక్షులు చందోలి శ్రీనివాస్ మాదిగ, జగిత్యాల పట్టణ కార్యదర్శి ఎనుగందుల మోహన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఈదుల లక్ష్మణ్ మాదిగ, మోర్తాడు సాయి మాదిగ, బొల్లె రవీందర్ మాదిగ, బొల్లె రాజేందర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు..

### మొక్కజొన్న ఎకరాకు 30 క్వింటాళ్ల కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మార్కుఫెడ్ ద్వారా కొనుగోలు చేసే మొక్కజొన్న ఎకరాకు 18 గంటలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఎకరాకు 30 క్వింటాళ్ల కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి గురువారం లేఖ రాశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో వరి ధాన్యం సాగు తరువాత అత్యధికంగా, సాగు చేయబడే పంటలలో, ప్రధానంగా పత్తి , మొక్కజొన్న సోయాబీన్ పంటలు రైతులు పండిస్తూ ఉండగా ప్రస్తుతమున్న నిబంధనలు, విధానాలకు అనుగుణంగా,కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పనలో భాగంగా వరిధాన్యం పత్తి మాత్రమే సేకరిస్తుండగా , మొక్కజొన్న సోయాబీన్ రైతులు ఇబ్బందులు పడకుండ, వారికి అండగా నిలిచేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ వాస్తవానికి వరి ధాన్యంతోపాటు, మొక్కజొన్న, సోయాబీన్ తోపాటు, పప్పు దినుసులు, నూనె గింజలు ఇతర ప్రధాన పంటల సేకరణ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి తోడు నిలవటం కేంద్ర ప్రభుత్వం బాధ్యత అని గతంలో ఇదే పరిస్థితులలో ఓపెన్ మార్కెట్ లో మద్దతు ధర పొందలేని పరిస్థితులలో అప్పటి యూపీఏ ప్రభుత్వం, మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న, సోయాబీన్ పసుపు పంటల సేకరణలో రాష్ట్ర ప్రభుత్వానికి తోడు నిలిచిందని ప్రస్తుతము, మొక్కజొన్న సేకరణలో కేంద్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా సేకరించే మొక్కజొన్న, ఎకరానికి, కేవలం 18 క్వింటాల్స్ వరకు మాత్రమే సేకరణకు పరిమితి చేయటంతో రైతాంగం ఆందోళనకు గురవుతున్నారని రాష్ట్రంలో రాబోయే వేసవి రబీ పంటలో వరిసాగుకు ప్రత్యామ్నాయంగా,అధిక మొత్తంలో మొక్కజొన్న సాగు చేసే అవకాశమున్నందున రాబోయే వేసవి పంట కాలంలో రైతాంగం మొక్కజొన్న మద్దతు ధర పొందటంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాల భావనతో మొక్కజొన్న దిగుమతి విదేశాల నుండి అనుమతించినచో, అది కేవలం తెలంగాణ రాష్ట్రానికే పరిమితి కాకుండ, జాతీయ స్థాయిలో రైతాంగంపై తీవ్రమైన ప్రతికూల భావం పడే అవకాశం ఉంటుందని కావున, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ మంత్రి వారికి ఉన్న అనుభవంతో,కేంద్ర ప్రభుత్వానికి, విదేశాల నుండి మొక్కజొన్న దిగుబడి అనుమతించకుండ, అటువంటి ఆలోచన ఏమైన ఉన్న ఉపసంహరింపచేసుకొనే విధంగా సూచనలు చేయాలని ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలులో నఫెడ్ ద్వారా మార్క్ ఫెడ్ కు తోడు నిలిచేవిధంగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ప్రస్తుతము మొక్కజొన్న సేకరణలో ఉన్న ఎకరానికి కేవలం 18 క్వింటాళ్ల నిబంధనలను సడలిస్తు, ప్రస్తుతము మొక్కజొన్న, ప్రతి ఎకరాకు 30 క్వింటాల వరకు అనుమతింప చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు